NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త
APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి, శుక్రవారం 20-09-2024 సంపుటి : 15 సంచిక : 87, పేజీలు 12 వెల : 4/-



3 లో..

ఎగిసి..పడిన మార్కెట్లు..

3 లో..

Reliance Infrastructure

తగ్గిన రిలయన్స్ ఇన్‌ఫ్రా రుణాలు

# దేశానికే ఆదర్శంగా స్కిల్ యూనివర్సిటీ - రేవంత్




హైదారాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

దేశానికే ఆదర్శంగా స్కిల్ యూనివర్సిటీట్రష్టంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు ఈ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు స్కిల్ యూనివర్సిటీ లో భాగస్వామ్యం పంచుకోవాలని, యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ కంపెనీల పేర్లను లేదా దాతల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని అధికారులకు సూచించారు. వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు ఛైర్మన్ మహీంద్రా ఆనంద్కు అప్పగిస్తున్నామని అన్నారు.





## జమిలి ఎన్నికలపై కేంద్ర కమిటీ

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- నిరంతరం ఎన్నికలతో డెవలప్‌మెంట్‌కు ఆటంకం
- సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి
- జమిలి ఎన్నికలతో దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు
- అన్ని పార్టీలు సహకరిస్తాయనే ఆశతో ఉన్నాం
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

వివరాలు 2లో..

జమిలి ఎన్నికల నిర్వహణ అమలుకోసం కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేయనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి..

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి మంత్రి తుమ్మల వినతి

ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన మంత్రి

సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని నేడు ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి వెల్లడించారు. ఇది ఇలా ఉంటే కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వ హయాంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే. నాటి ప్రభుత్వం టెక్నో ఎకనామిక్ ఫీజ్‌బిలిటీ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. గతంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించతలపెట్టిన విమానాశ్రయ భూములకు సంబంధించి సైట్ క్లియరెన్స్ ఇవ్వాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నివేదికలో ప్రభుత్వాన్ని కోరారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం సానుకూల నివేదిక ఇవ్వడంతో జిల్లా ప్రజల చిరకాల కోరికగా ఉన్న విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియ ముందుకు సాగనుంది.

## తిరుమల లడ్డు ప్రసాదంపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

తిరుపతి నీలగిరి వార్త ప్రతినిధి

తిరుపతి లడ్డూ ప్రసాదం విషయంలో చంద్రబాబు సంచలన వ్యాఖ్య చేశారు. తిరుపతి లడ్డూను గత ప్రభుత్వం అపవిత్రం చేసిందని నాసిరకం వస్తువులను వాడడమే కాకుండా, నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వాడారని అన్నారు. ఈ విషయం తెలిసి ఆందోళనకు గురయ్యానని వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్వచ్ఛమైన నెయ్యిని తీసుకొచ్చి లడ్డూ ప్రసాదానికి వినియోగిస్తున్నామన్నారు.



ఇద్దరు ప్రయాణికుల మృతి.. శంషాబాద్ విమానాశ్రయంలో విషాదం..

వార్త 2లో

## రైతుల పోరుబాటతో కాంగ్రెస్ వెన్నులో వణుకు..

### అధికార పార్టీపై నిప్పులు చెరిగిన హరీశ్

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి



హామీలు అమలు చేయకుండ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికార పార్టీ రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శిస్తూ తన అధికారిక ఎక్స్ ఖాతాలో హరీశ్ ఓ పోస్ట్ చేశారు. "రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజాభవన్?కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకుపుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడిక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటోంది. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతన్నలను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ పక్షాన దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేంటి? ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు, ఎందుకు ఇన్ని ఆంక్షలు? ప్రజాభవన్ కు రైతులు తరలివస్తు న్నారంటే సీఎంకు ఎందుకు అంత భయం? రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే.. రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదు.



## కూల్చివేత వ్యర్థాలు తొలగించేందుకు హైడ్రా టెండర్లు

- ఈ నెల 27 వరకు బిడ్‌లు స్వీకరణ
- ఏడాది పాటు కొనసాగనున్న కాంట్రాక్ట్
- కోమటికుంట చెరువులో హైరైజ్ నిర్మాణలపై హైడ్రా కన్ను
- రెండు టాప్ టవర్లు

వివరాలు 2లో..

## రైతులను అరెస్టు చేయడం దారుణం: కేటీఆర్

- రుణమాఫీ కోసం ఆందోళన చేయడం నేరమా..
- అన్నదాతల అక్రమ నిర్భందాలు ఆపండి
- అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయండి
- రేవంత్‌కు కెటిఆర్ వినతి

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

రుణమాఫీ కోసం పోరాడుతున్న రైతులను అరెస్టు చేయడం దారుణమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చలో ప్రజాభవన్‌కు పిలుపునిచ్చిన వారి అరెస్టును ఖండిస్తున్నామన్నారు. బుధవారం రాత్రి నుంచి రైతులను, రైతు సంఘాల నాయకులను అరెస్టుచేసి పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణమైన చర్య అన్నారు. వారేమైనా దొంగలా, ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. గురువారం ఉదయం నుంచి కూడా అనేక చోట్ల అన్నదాతల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుంటున్నట్టు సమాచారం అందుతున్న దని చెప్పారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఇకనైనా ఆపాలన్నారు.అక్రమంగా నిర్బంధించిన అన్నదాతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చి మోసం చేసినందునే ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సంఘటిత శక్తి ముందు ప్రభుత్వం తలవంచక తప్పదని కేటీఆర్ తెలిపారు.



## పోలీసులకు పట్టుబడ్డ జానీ మాస్టర్..

హైదరాబాద్:నీలగిరి వార్త ప్రతినిధి

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసులో కీలక పరిణామం చోటుచేస్నుకుంది. జానీ మాస్టర్‌ని పోలీసులు గోవాలో అరెస్టు చేశారు. గోవా కోర్టులో ఆయనని పోలీసులు హాజరుపరచనున్నారు. అనంతరం పీటీ వారెంట్ కింద హైదరాబాద్‌కు తరలించనున్నారు. కాగా జానీ మాస్టర్ బెంగళూరు నుంచి గోవా వెళ్లినట్టు గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసేందుకు ఎస్‌వోటీ, నార్సింగి పోలీసులు రంగంలోకి దిగి ఆపరేషన్ చేపట్టారు. గోవాలో ఉన్నట్టు ట్రాక్ చేశారు. అక్కడ ఓ లాడ్జ్‌లో ఉన్నట్టు నిర్ధారించుకొని ఎస్‌వోటీ పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. బాధిత యువతి కేసు పెట్టిన నాటి నుంచి 5 రోజులుగా జానీ మాస్టర్ ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోంది.



## జమ్మూకశ్మీర్‌ను దోచుకోవడమే జన్మహక్కుగా ఆ పార్టీలు భావించాయి: ప్రధాని మోదీ

శ్రీనగర్: నీలగిరి వార్త ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ఎన్సీ, పీడీపీ, కాంగ్రెస్ పార్టీలు జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని లూటీ చేసినట్లు ఆరోపించారు. దోచుకోవడమే తమ జన్మహక్కుగా ఆ పార్టీలు భావించాయన్నారు. ఆ మూడు పార్టీల కుటుంబ పాలనలో.. జమ్మూకశ్మీర్ యువత నలిగిపోయినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాద ఛాయలు లేకుండా తొలిసారి జమ్మూకశ్మీర్‌లో స్వేచ్ఛగా ఎన్నికలు జరుగుతున్నట్లు మోదీ తెలిపారు. భారత ప్రజాస్వామ్యాన్ని జమ్మూకశ్మీర్ ప్రజలు బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు.



# జమిలి ఎన్నికలపై కేంద్ర కమిటీ

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

నిరంతరం ఎన్నికలతో డెవలప్‌మెంట్‌కు ఆటంకం

సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి

జమిలి ఎన్నికలతో దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు

అన్ని పార్టీలు సహకరిస్తాయనే ఆశతో ఉన్నాం

వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

జమిలి ఎన్నికల నిర్వహణ అమలుకోసం కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేయనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా అయిదేండ్ల పాటు ఏదో ఒకచోట పోలింగ్ జరుగుతు న్నందున ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం, తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు చెప్పారు. ఢిల్లీలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అసెంబ్లీలు, పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలకు ఫుల్‌స్టాప్ పెట్టి.. జమిలి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామం అన్నారు.

**అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి..**

ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ట్రాఫిక్ జామ్, ధ్వని కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. వేర్వేరుగా ఎన్నికల నిర్వహణ కారణంగా ఖజానాపై ఆర్థికంగా భారం పడుతోందని చెప్పారు. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో జరుగుతున్న ఖర్చు ?4,500 కోట్ల పైమాటేనన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణపై కేంద్రమంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై.. దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. ప్రస్తుతం వ్యతిరేకిస్తున్న పార్టీలు త్వరలోనే దీనికి సహకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తిరుమల లడ్డూపై నిజాలు నిగ్గు తేల్చండి

ఉన్నతస్థాయి విచారణ లేదా

సిబితో విచారణ

మనోభావాలు దెబ్బతీసిన

నీచులను బజారుకీడ్చండి

చంద్రబాబు వ్యాఖ్యలపై

స్పందించిన పిసిసి చీఫ్ షర్మిల

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి



తిరుమలను అపవిత్రం చేస్తూ.. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ, వైసీపీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గురువారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతకు, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి మచ్చతెచ్చేలా ఉన్నాయని, చంద్రబాబు చేసిన ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే.. సెంటిమెంట్ మీద రాజకీయం చేసే ఉద్దేశ్యమే లేకుంటే.. నెయ్యికి బదులు జంతువుల నూనెలు నిజంగా వాడి ఉంటే... తక్షణం ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేయాలని షర్మిల డిమాండ్ చేశారు. లేదా సీబీఐతో విచారణ జరిపించాలని అన్నారు. మహాపాపానికి, ఘోర అపచారానికి పాల్పడిన నీచులెవరో తేల్చాలన్నారు. సీఎం చంద్రబాబు తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉండాలని, నిజాలు నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిల చెప్పారు. కాగా వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారంటూ సీఎం చంద్రబాబు బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదం నుంచి నిత్యాన్న ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారని ఆరోపించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉపయోగించి తయారు చేయాల్సిన శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో జంతువుల కొవ్వును కలిపారని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని నాసిరకంగా మార్చేశారు. ఎన్ని ఫిర్యాదుల చేసినా శ్రీవారి పవిత్రతను దెబ్బతీశారు. ఎన్నోసార్లు చెప్పాం. అయినా.. తిరుమలలో చాలా దుర్మార్గంగా ప్రవర్తించారు. చివరకు అన్న ప్రసాదంలోనూ నాణ్యత లేకుండా చేశారు. సాక్షాత్తూ స్వామి దగ్గర పెట్టే ప్రసాదం కూడా అపవిత్రం చేశారు. నాసిరకం సరుకులే కాకుండా, లడ్డూ ప్రసాదం తయారీకి నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారు. ఈ రోజు స్వచ్ఛమైన నెయ్యి తెమ్మన్నాం. ప్రక్షాళన చేయమని చెప్పాం. ఇప్పుడు నాణ్యత పెరిగింది. ఇంకా నాణ్యత పెంచుతాం. వేంకటేశ్వరస్వామి మనరాష్ట్రంలో ఉండడం మనందరి అదృష్టం. ఆయన కోసం ప్రపంచం మొత్తం మన దగ్గరకి వస్తోంది. అలాంటప్పుడు తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది' అని చంద్రబాబు అన్నారు. ఃగా యూఎస్ పర్యటనలో భాగంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ, శివసేన స్పందించిన తీరు పట్ల ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాహుల్ నిజాలు మాట్లాడితే.. తీవ్రవాదమంటారా? అంటూ ఆ రెండు పార్టీలను ఈ సందర్భంగా ఆమె నిలదీశారు. రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యముందా అని బీజేపీ, శివసేన నేతలను వైఎస్ షర్మిల ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అలాగే బీజేపీకి కొత్త అర్థం చెప్పారు. ఆ పార్టీ మతతత్వ పార్టీ అని ఆరోపించారు. ప్రజలను విడగొట్టి.. వారి మధ్య మంట పెట్టి అందులో చలి కాచుకుటుందని వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ, శివసేన స్పందించిన తీరును అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. బుధవారం విజయవాడలో వైఎస్ షర్మిల నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఆ పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు.

# కూల్చివేత వ్యర్థాలు తొలగించేందుకు హైడ్రా టెండర్లు

ఈ నెల 27 వరకు బిడ్ లు స్వీకరణ

ఏడాది పాటు కొనసాగనున్న కాంట్రాక్ట్

కోమటికుంట చెరువులో హైరైజ్ నిర్మాణలపై హైడ్రా కన్ను

రెండు టాప్ టవర్లు కూల్చివేయాలని నిర్ణయం

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

కూల్చివేత వ్యర్థాలు తొలగించేందుకు హైడ్రా టెండర్లు పిలిచింది. నేటి నుంచి ఈ నెల 27 వరకు బిడ్లు స్వీకరించనున్నారు. ఈమేరకు హైడ్రా అధికారులు ఆఫ్‌లైన్‌లో టెండర్లు ఆహ్వానించారు. ఇప్పటివరకు 23 చోట్ల 262 అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన హైడ్రా ఆ కూల్చివేత వ్యర్థాలను తొలగించేందుకు టెండర్లను ఆహ్వానించింది. హైదరాబాద్ లో ఆక్రమణలకు గురైన చెరువులు, నాళాలను పరిరక్షించడమే ధేయంగా ఏర్పాటైన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) దూకుడుగా వ్యవహరిస్తోంది.

**హైరైజ్ నిర్మాణలపై హైడ్రా కన్ను**

బాచుపల్లిలోని కోమటికుంట చెరువు (లేక్ ఐడీ నంబర్ 2822) ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో అక్రమంగా 8, 9వ బ్లాక్ నిర్మాణ పనులు చేపడుతున్న నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు హైడ్రా అధికారులు. ఇటీవల సంబంధిత నిర్మాణ సంస్థ చేపడుతున్న స్థలాన్ని పరిశీలించారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలోనే 8,9వ బ్లాక్‌లు కడుతున్నట్టు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ సం స్థకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ బ్లాక్‌ల నిర్మాణం నిలిపివేయాలని ఆదేశించి నా ఆ సంస్థ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నట్టు గుర్తించారు. ఈ క్రమంలోనే లీగల్ సమస్యలు తలెత్తకుండా హైడ్రా నిశితంగా పరిశీలన చేస్తున్నారు.. ఈ రెండు టవర్లను కూల్చివేయాలని నిర్ణయానికి వచ్చారు. అలాగే కూల్చే వేసే సమయంలో ఇతర కట్టడాలకు డామేజ్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోనున్నారు.

# తిరుమల లడ్డూపై నాసిరకం నెయ్యి నిజమే

చంద్రబాబు వ్యాఖ్యలు

ముమ్మాటికీ నిజం

వైవి సుబ్బారెడ్డి, భూమనలు

భ్రష్టు పట్టించారు

టిటిడి మాజీ సభ్యుడు రమణ

తీవ్ర ఆరోపణలు

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమల లడ్డూలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినవన్నీ నిజాలే అని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఓవీ రమణ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విదేశాల నుంచి బట్టర్ ఆయిల్ దిగుమతి చేసుకుని శ్రీవారి లడ్డూ తయారీకి వినియోగించారన్నారు. ఒక మాజీ అధికారి పుణ్యమే లడ్డూలలో నాసి రకం నెయ్యి వాడడానికి కారణమని మండిపడ్డారు. నిజాలు మాట్లాడిన చంద్రబాబుపై టీటీడీ మాజీ ఛైర్మన్లు భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిల విమర్శలు సరికాదన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి విలువల్లేని వ్యక్తి అని మండిపడ్డారు. టీటీడీని భ్రష్టు పట్టించింది కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డిలే అని వ్యాఖ్యలు చేశారు. తిరుమలలో కోట్లాది రూపాయలతో ల్యాబ్‌లు ఉన్నా, వీళ్ల గుట్టు బయటపడ కూడదనే గత ప్రభుత్వంలో టెక్నీషియన్లను కావాలనే నియమించలేదన్నారు. దేశంలో కర్ణాటక, పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రమే ఆవు నెయ్యి అందుబాటులో ఉందన్నారు. వైసీపీ హయాంలో నెయ్యి సరఫరాలో అనుభవం లేని ఇతర రాష్ట్రాల్లోని ట్రేడర్ల నుంచి నెయ్యి కొనుగోలు చేయడం కమిషన్ల కోసమే అని ఆరోపించారు. దేశంలోనే సమర్థవంతమైన సీఎం చంద్రబాబు ఒక్కరే అని అన్నారు. అనుభవం ఉన్న నాయకుడు కాబట్టే వరదల నుంచి బాధితులకు వెంటనే ఉపశమనంకలిగేలా చేశారన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే వరద బాధితులకు విరివిగా దాతలు విరాళాలు ఇచ్చారన్నారు. గోలిషోడాలమ్ముకున్న అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు కూడా సీఎంను విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ శాఖ గురించే తెలియదన్న అంబటి రాంబాబు వరదలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందంటూ ఓవీ రమణ వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదం నుంచి నిత్యాన్న ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారని తెలిపారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉపయోగించి తయారు చేయాల్సిన శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో జంతువుల కొవ్వును కలిపారని చెప్పారు.లడ్డూ ప్రసాదం తయారీకి నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారు. ఈ రోజు స్వచ్ఛమైన నెయ్యి తెమ్మన్నాం. ప్రక్షాళన చేయమని చెప్పాం. ఇప్పుడు నాణ్యత పెరిగింది. ఇంకా నాణ్యత పెంచుతాం. వేంకటేశ్వరస్వామి మనరాష్ట్రంలో ఉండడం మనందరి అదృష్టం. ఆయన కోసం ప్రపంచం మొత్తం మన దగ్గరకి వస్తోంది. అలాంటప్పుడు తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబు అన్నారు.

# ఇద్దరు ప్రయాణికుల మృతి.. శంషాబాద్ విమానాశ్రయంలో విషాదం..

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఇద్దరు ప్రయాణికులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. నితిన్ షా, షేక్ సకీనా అనే ప్రయాణికులు విమానాశ్రయంలోకి ప్రవేశించగానే అక్కడికక్కడే కూలిపోయారు.



అక్కడనే ఉన్న భద్రతా సిబ్బంది వేగంగా స్పందించి వారిని అపోలో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నితిన్ షా స్వస్థలం గోవా కాగా.. సకీనా సౌదీ అరేబియాలోని జెడ్డా. వీరిద్దరి మరణానికి కారణాలు తెలియరాలేదు. పోలీసులు మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# లడ్డూ నాణ్యతపై అధికారులే తెలిపారు

వారిచ్చిన సమాచారంతోనే చంద్రబాబు వ్యాఖ్యలు

తిరుమల అక్రమాలపై విచారణ చేయాలన్న డోలా

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూలపై అధికారుల తెలిపిన విషయాల ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారని మంత్రి డోలా ఆంజనేయులు అన్నారు. తిరుమలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలన్నారు. పనిచేసే ప్రభుత్వంపై బురద చల్లొద్దు అని అన్నారు. తిరుమలలో జరిగిన దోపిడీలపై సమగ్రమైన విచారణ జరిపి తీరుతామని మంత్రి డోలా ఆంజనేయులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి డోలా ఆంజనేయులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాలు పుట్టలో పాములు బయటకు వచ్చినట్టు వస్తున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక ఫేక్ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను నమ్ముకుని చాలా మంది వలంటరీ ఉద్యోగాలకు వచ్చారన్నారు. ఆగస్టు 2023 నుంచి వలంటీర్లను ఎక్కడ రెన్యూవల్ చేయలేదని తెలిపారు. ఉద్యోగాలు లేని వారిని మోసపు మాటలు చెప్పి వారి జీవితాలను అగమ్య గోచరంగా మార్చారని మండిపడ్డారు. సలహాదారుల పోస్టులు మాత్రం పదవీకాలం ముగియకముందే వారిని రెన్యువల్ చేశారన్నారు. పనికిమాలిన వ్యక్తులను సలహాదారులుగా నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఐదేళ్లలో సాక్షి పత్రికకు అడ్డగోలుగా దోచి పెట్టారని ఆరోపించారు. వలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై ఏపీ కేబినెట్‌లో చర్చకు వచ్చింది. గతేడాది ఆగస్టులోనే వలంటీర్ల కాలపరిమితి ముగిసిందని ఈ సందర్భంగా అధికారులు కేబినెట్‌కు తెలియజేశారు. కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా నాడు వలంటీర్లతో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజీనామా చేయించారని పలువురు మంత్రులు తెలియజేశారు. తప్పుడు విధానాలు.. దొంగ పద్ధతుల్లోనే జగన్ పాలన సాగించారని ఈ సందర్భంగా మంత్రులు చెప్పారు.



# ఏక కాల ఎన్నికలతో ఎంతో మేలు

జమిలిని ఆహ్వానించిన పురంధేశ్వరి

రాజమండ్రి, నీలగిరి వార్త ప్రతినిధి

దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేయడం ఆహ్వానించదగ్గ పరిణామమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలపై పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వంద రోజులకు స్థానిక ఎన్నికలు జరుగుతాయని ఆమె చెప్పారు. అభివృద్ధికి అవరోధం లేకుండా ఉండేందుకే జమిలి ఎన్నికలు అవసరమని ఆమె స్పష్టం చేశారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలపై మంచి ఆశతో ఉన్నామన్నారు. దేశ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ ఆలోచన చేయాలన్నారు. విదేశాలకు వెళ్లి కాంగ్రెస్ దేశ గౌరవాన్ని భంగం చేస్తోందని ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ నిన్న (బుధవారం) ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు.



ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా... దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా విమర్శించాయి.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# చాలదు

విపత్తులు కలిగించే నష్టాలు అపారం. వాటి బారిన పడ్డ బాధితులను ఎంతగా ఆదుకున్నా జరిగిన నష్టాలను పూరించడం అసాధ్యం. ప్రభుత్వాలు చేసే సాయం కొద్దిపాటి ఉపశమనం మాత్రమే. చితికిపోయిన బతుకులు లేచి నిలబడటానికి ఊతం ఇస్తుందంతే. కానీ ఆపన్నులకు ప్రభుత్వాలు చేస్తున్న సహాయం ఆ మాత్రం కూడా ఉండటకపోవడం వారి పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. రాష్ట్రంలో వచ్చిన ఇటీవలి వరదలు చాలా మట్టుకు ఏలికలు నివారించదగినవి. అనూహ్య వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ప్రకటించిన పరిహారం ఎంత మాత్రం సరిపోదు. వారికి కనీస ఊరట కలిగించదు. ప్రభుత్వ అంచనాల మేరకు రాష్ట్ర



వ్యాప్తంగా 5.67 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది. మూడు లక్షల మంది రైతులు బాధితులు. కౌలు రైతులకు కూడా పరిహారమన్నా వారి గుర్తింపు కీలకం. కాగా ఇంతా చేసి ప్రధాన పంటలైన వరి, పత్తి, వేరుశనగ, ఇత్యాది పంటలకు ఎకరాకు ఇస్తామంటున్నది రూ. పది వేలు. అపరాలకైతే 6 వేలు. మిర్చి సహా అన్ని రకాల ఉద్యానవన పంటలు, తోటలకు 14 వేలు, కూరగాయలకు 4 వేలు. కొబ్బరి, ఆయిల్‌పాం చెట్టుకు 1,500. ఈ పరిహారం రైతులు ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడిలో కొంచెం కూడా ఉండదు. పంట చేతికొస్తే రైతుకు లభించే ఆదాయంతో పోల్చితే పిసరంత.ఎకరా వరి పంట సాగుకు రైతుకు తక్కువలో తక్కువ పాతిక వేలవుతుంది. కౌలు రైతుకైతే ఇంకో పది వేలు ఎక్కువ. ప్రభుత్వం ఇస్తానంటున్నది పది వేలు. పత్తి ఖర్చు యాభై వేల పైమాటే. మిరప ఖర్చు లక్షలవుతోంది. ఇవే కాదు, అన్ని పంటలదీ ఇదే పరిస్థితి. అందుకే వరికి ఎకరాకు కనీసం పాతిక వేల సాయం కోరుతున్నారు. వాణిజ్య పంటలకు, హార్టికల్చర్, తోటలకు రైతులు పెట్టిన పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని సముచిత స్థాయిలో పరిహారం ఇవ్వాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. నేషనల్ శాంపిల్ సర్వే సహా ఏ సర్వేలను చూసినా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ ఖర్చులు బాగా ఎక్కువనే చెబుతున్నాయి.

రైతుల్లో 93 శాతం మంది రుణగ్రస్తులని, సగటు అప్పు దేశంలోనే అత్యధికం 2.45 లక్షలని వెల్లడించాయి. మన రాష్ట్ర ప్రభుత్వం సైతం పంటలకు మద్దతు ధర నిర్ణయించే వ్యవసాయ ఉత్పత్తుల వ్యయ, ధరల సంస్థ (సిఎసిపి)కు ఏటా పంపే నివేదికల్లో వ్యవసాయ ఖర్చుల వివరాలూ ఇదే చెబుతున్నాయి. రైతుల, కౌలు రైతుల, వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు, అంతకంతకూ సాగు తగ్గుదల ఇవన్నీ వ్యవసాయ సంక్షోభానికి సంకేతాలు. ఈ పరిస్థితుల్లో ఊహించని స్థాయిలో వరదలొచ్చి పంటలను నష్టపరిస్తే రైతులు కోలుకోవడం కష్టం. వీటన్నింటిపై ఆలోచించైనా ప్రభుత్వం పరిహారం పెంచాల్సి ఉంటుంది.వైపరీత్యాల వేళ వివిధ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అందించే సాయం క్షతగాత్రులను పరిహసిస్తుంది. ధరలకనుగుణంగా ప్రతి ఐదేళ్లకోమారు సహాయానికి సంబంధించి స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్ పెంచాలి. 2015లో కేంద్రం స్కేలును సవరించగా అది 2022 మార్చి వరకు కొనసాగింది. బిజెపి సర్కారు 2020లో సవరించాల్సి ఉన్నా రెండేళ్లపాటు కాలయాపన చేసింది. విపత్తు బాధితులు సర్కారీ సాయాన్ని కోల్పోయారు. 2022లో స్కేలును పెంచి 2026 వరకు అమలు చేస్తామంది.

# ఎగిసి..పడిన మార్కెట్లు..

### సెన్సెక్స్‌కు 131 పాయింట్ల నష్టం



**ముంబయి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం ఓ దశలో రికార్డ్ గరిష్టాలను నమోదు చేశాయి. అమ్మకాల ఒత్తిడితో తుదకు నష్టాలతో సరిపెట్టుకున్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,037 పాయింట్ల వద్ద ప్రారంభమై.. ఇంట్రాడేలో ఏకంగా 83,326 సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. చివరికి 131.43 పాయింట్ల నష్టంతో 82,948.23 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ 41 పాయింట్లు తగ్గి 25,378 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్-30లో టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, సన్‌ఫార్మా, టాటాస్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఏషియన్ పెయింట్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరసలో ఉన్నా యి. మరోవైపు బజాజ్‌ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్‌బిఐ, ఎల్‌అండ్‌టి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. ఆటో, ఫార్మా, మెటల్, ఆయిల్, గ్యాస్ రంగాలు 0.5 నుంచి ఒక్క శాతం వరకు తగ్గాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.7 శాతం, స్మాల్‌క్యాప్ 0.5 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.

# ఇసుజు మోటార్స్ నుంచి కొత్త చాసిస్ వేరియంట్

**న్యూఢిల్లీ :**

ఇసుజు మోటార్స్ ఇండియా తన కొత్త డి-మ్యాక్స్ వాణిజ్య వాహన శ్రేణిలో ఒక కొత్త క్యాబ్ ఛాసిస్ వేరియంట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. దీని ధరను చెన్నరు ఎక్స్‌షోరూం వద్ద రూ.9,99,999గా నిర్ణయించింది. దీని కోసం బుకింగ్స్‌ను తెరిచినట్లు పేర్కొంది. దీంతో తమ వాణిజ్య పికప్ వాహనాల శ్రేణీని విస్తరించినట్లయ్యిందని తెలిపింది.



# వడ్డీ రేట్లు తగ్గకపోవచ్చు..!

### ద్రవ్యోల్బణంపైనే ఆర్‌బిఐ దృష్టి

### ఎస్‌బిఐ ఛైర్మన్ శెట్టి అంచనా

**ముంబయి :**

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రస్తుత ఏడాదిలో వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. ఇప్పటికీ నెలకొన్న హెచ్చు ఆహార ద్రవ్యోల్బణ అనిశ్చితి నేపథ్యంలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను సడలించే అవకాశం లేదన్నారు. అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నాలుగు సంవత్సరాల్లో తొలిసారి రేట్ల కోతకు సంకేతాలు ఇచ్చిందన్నారు. ఇది ఇతర ఆర్థిక వ్యవస్థలలోని సెంట్రల్ బ్యాంకులను అనుసరించడానికి ప్రేరేపించవచ్చన్నారు. తగ్గింపును ఆశించలేమన్నారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) అక్టోబర్ 7-9 తేదీల్లో భేటీ కానుంది.జులైలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.54 శాతంగా ఉండగా.. ఆగస్టులో 3.65 శాతానికి పెరిగింది. ఆర్‌బిఐ లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. అహార ద్రవ్యోల్బణం 5.66 శాతంగా చోటు చేసుకుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరపడబోమని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల అన్నారు. దీంతో అక్టోబర్‌లో జరగనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ సమావేశంలో కీలక వడ్డీరేట్లను తగ్గిస్తారన్న నిపుణులు అంచనాలకు శక్తికాంత తాజాగా చెక్ పెట్టినట్లయ్యింది. తాజాగా ఎస్‌బిఐ చీఫ్ కూడా అదే తరహాలో వ్యాఖ్యలు చేయడంతో రుణగ్రహీతల ఆశలపై మరింత నీళ్లు చల్లినట్లయ్యింది. వరుసగా రెండో నెలలోనూ ద్రవ్యోల్బణం నాలుగు శాతం కంటే తక్కువగా




అయితే సెంట్రల్ బ్యాంక్‌లు దేశ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటాయన్నారు. ఫెడ్ రేట్ల తగ్గింపు ప్రభావం చూపినప్పటికీ.. ఆర్‌బిఐ మాత్రం దేశీయంగా అహార ద్రవ్యోల్బణంపై దృష్టి పెట్టనుందన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఏడాది వడ్డీ రేట్ల తగ్గింపు ఉండకపోవచ్చన్నారు. 2025 జనవరి %-% మార్చి త్రైమాసికం వరకు వేచి చూడాల్సి రావొచ్చన్నారు. ఇంతలో అహార ద్రవ్యోల్బణం తగ్గుదల ఉంటే తప్పా రేట్లలో చోటు చేసుకుందని దాస్ గుర్తు చేశారు. అయినప్పటికీ కీలక వడ్డీరేట్ల తగ్గింపు అంశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. పాలసీ విధానకర్తలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. దేశంలో అధిక ధరలు నెలకొన్న నేపథ్యంలో హెచ్చు వడ్డీ రేట్లను కొనసాగించాలని ఆర్‌బిఐ ఇటీవల నిర్వహించిన ఎంపిసి భేటీలో నిర్ణయించింది. దీంతో వరుసగా తొమ్మిదో సారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా ప్రకటించింది.

# ఎగుమతుల నేల చూపులు

### పెరిగిన దిగుమతులు


### 10 నెలల గరిష్టానికి వాణిజ్య లోటు

**న్యూఢిల్లీ :**

భారత్ స్వయం సమృద్ధి సాధిస్తోందన్న మోడీ ప్రభుత్వ వర్గాల ప్రకటనలకు.. ఆచరణకు తీవ్ర అంతరం ఉంది. దేశ ఎగుమతులు నేల చూపులు చూస్తోంటే.. మరోవైపు దిగుమతులు ఎగిసిపడటమే ఇందుకు నిదర్శనం. ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ సన్నగిల్లడంతో ప్రస్తుత ఏడాది ఆగస్టులో ఎగుమతులు 9.32 శాతం పతనమై 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. కాగా.. సరుకుల దిగుమతులు మాత్రం 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ఎగమతులు తగ్గడం.. దిగుమతుల పెరగడంతో ఆగస్టులో దేశ వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగి.. 10 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. దీంతో వరుసగా రెండో మాసంలోనూ అత్యధిక వాణిజ్య లోటు చోటు చేసుకున్నట్లయ్యింది. ఇది అధిక విదేశీ చెల్లింపులకు దారి తీయనుంది.

**పసిడి దిగుమతులు రెట్టింపు..**

"గడిచిన ఆగస్టులో బంగారం దిగుమతులు రెట్టింపై 10.06 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023 ఇదే మాసంలో 4.9 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 మార్చి తర్వాత తొలిసారి బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య లోటు పెద్ద విషయం కాదు. అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలను అగ్ర దేశాలతో పోల్చలేము. విదేశీ మారకం సమస్యలేమీ లేము. ఇది పెద్ద విషయమేమీ కాదు." అని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ భర్త్వాల్ పేర్కొన్నారు."ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి మేఘాలు నెలకొన్నప్పటికీ రత్నాలు, ఆభరణాలు, పెట్రోలియంయేతర భారత ఎగుమతులు మెరుగ్గానే ఉన్నాయి. ఇది కొంత ఉపశమనం కలిగిస్తోంది. పెట్రోలియం ధరలలో క్షీణత చమురు దిగుమతి బిల్లుకు మంచిది. ఇది ఆగస్టులో 11.01 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. అయితే.. ఇది పెట్రోలియం ఎగుమతుల విలువను దెబ్బతీస్తుంది" అని సునీల్ భర్త్వాల్ పేర్కొన్నారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# 2025లో ఐపిఒకు ప్యూర్ ఇవి.. నాలుగేళ్లలో రూ.2వేల కోట్ల టర్నోవర్ లక్ష్యం

PURE ELECTRIC VEHICLE

**హైదరాబాద్ :**

విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ ప్యూర్ ఇవి 2025లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే నాట్కో ఫార్మా ఫ్యామిలీ ఆఫీస్, లారస్ ల్యాబ్స్ ఫ్యామిలీ ఆఫీస్, హెచ్‌టి వెంచర్స్, బిసిసిఎల్, ఐఐటి హైదరాబాద్ తదితర ప్రముఖ పెట్టుబడిదారుల మద్దతుతో కంపెనీ బలమైన పెట్టుబడిదారుల నమ్మకాన్ని కలిగి ఉందని పేర్కొంది. గత మూడేళ్లుగా నిర్వహణ లాభాలను సాధించిందని తెలిపింది. రాబోయే నాలుగేళ్లల్లో రూ.2000 కోట్ల టర్నోవర్‌ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్యూర్ ఇవి సిఇఒ రోహిత్ వదేరా తెలిపారు.

# తగ్గిన రిలయన్స్ ఇన్‌ఫ్రా రుణాలు

**ముంబయి :**

అనీల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాపై రుణాల భారం తగ్గింది. మొత్తం రుణాలను రూ.3,831 కోట్ల నుంచి రూ.475 కోట్లకు తగ్గించుకున్నట్లు వెల్లడించింది. బకాయిలు తగ్గించుకున్న తర్వాత రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ నికర విలువ రూ.9,041 కోట్లుగా ఉందని ఆ సంస్థ రెగ్యూలేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఎల్‌ఐసి, ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ, ఐసిఐసిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌తో పాటు ఇతర రుణదాతల బకాయిలను చెల్లించినట్లు తెలిపింది.

Reliance Infrastructure

# అట్టహాసంగా డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా ప్రమాణ స్వీకారం...






### కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి : తులసీరెడ్డి

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న : పోలు మరియమ్మ...

### నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా : పోలు మరియమ్మ

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన : తులసీరెడ్డి

### మోదీ ఒక కేడీ : ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లాధ్యక్షులు సుదర్శన్

### ఏపీకి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం : జిల్లా మహిళా అధ్యక్షురాలు పఠాన్

### విహాన బాను

### ప్రకాశంజిల్లాలో వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు...

## ఒంగోలు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలి...

బ్యూరో(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్):నీలగిరి వార్త

దేశంలో జెమిలీ ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో చేరికల జోరు కొనసాగుతోంది. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో బిజెపికి రాజీనామ చేసి కీలక మహిళా నేత పోలు మరియమ్మ కాంగ్రెస్‌లో చేరారు.పీసీసీ మీడియా కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పొదిలికి చెందిన షేక్ సైదా నియమితులయ్యారు. ఈమేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్ ఉత్తర్వులు ఇచ్చారు.సైదా 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారు. గతంలో పార్టీ జిల్లా,రాష్ట్ర అధికార ప్రతినిధిగా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలు భాధ్యతలు నిర్వహించారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నారు. మార్కాపురం జిల్లా సాధన కోసం సమితి కన్వీనర్‌గా ఉండి అన్ని రాజకీయ పక్షాలు,ప్రజాసంఘాలను ఏకంచేసి పోరాటం చేశారు. ఆయనకు పదవి రావడం డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదాపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో భాగంగానే ఒంగోలు పట్టణం రంగారాయుడు చెరువు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలలు వేసి షేక్ సైదా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాయి బాబా గుడి వద్ద నుండి గద్దలగుంటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశంజిల్లా నూతన డిసీసీ అధ్యక్షుడిగా సైదా ప్రమాణస్వీకారానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తులసిరెడ్డి మరియు పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రకాశం జిల్లా డిసీసీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమం జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పీసీసీ మీడియా కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి చేతుల మీదగా సుమారు 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హెూదా,ప్రతి పేద మహిళకు నెలకు రూ.8,500 మహిళా మహాలక్ష్మి చెల్లింపు, రైతులకు రూ.2 లక్షల వ్యవసాయ రుణమాఫీ,50 శాతంతో కూడిన కొత్త కనీస మద్దతు ధర వంటి హామీలను కాంగ్రెస్ పార్టీ మొన్న జరిగిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పఠాన్ రిహానా భాను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.చివరగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఎర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షురాలు పోలు మరియమ్మ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగాక పదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్ నాశనం కావడంలో ముఖ్య పాత్ర పోషించింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాదా అని మరియమ్మ నిలదీశారు. అంతేకాకుండా బీజేపీ ప్రభుత్వ అసమర్థత, మోసాలను కప్పిపెట్టి.. కాంగ్రెస్ పార్టీ కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీ పై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదాపైనే తొలి సంతకం అని రాహుల్ గాంధీ చెప్పినందుకు కాంగ్రెస్ పార్టీకి భయపడుతున్నారా " మోదీ " అని తనదైన శైలిలో ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు ఇన్చార్జి పాలపర్తి విజేష్ రాజ్ ,కైపు వెంకట కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన గజమాల నిలిచింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఒంగోలు నగర అధ్యక్షులు తుర్కపల్లి నాగలక్ష్మి,రైతు సంఘం నాయకులు చుండూరు రంగారావు, సీపీఐ వెంకటరావు, మైనారిటీ సంఘం నాయకులు షేక్ రఫీ,లోక్ సత్తా పార్టీ నాయకులు రఫీ,చిలకలూరిపేట కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ, ప్రకాశంజిల్లా నాయకులు కాంగ్రెస్ నాయకులు ఉద్దండి మల్లికార్జున,ఉంగరాల శ్రీను,బొడ్డు సతీష్,ప్రసన్న రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్,దరణాసి రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి,జిల్లా ఉపాధ్యక్షుడు నాయాబ్ రసూల్,జిల్లా ప్రధాన కార్యదర్శులు కైపు కృష్ణారెడ్డి, బాలకృష్ణరెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలచంద్ర నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎక్స సర్వీస్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమల నాయుడు,రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి.రవి, రాష్ట్ర యువజన విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లామైనార్టీ విభాగం నాయకులు షేక్ ఖలీల్ భాష,ఎర్రగొండపాలెం మండల మాజీ కన్వీనర్ దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలినేని బాటలో మరికొందరు

### ఉదయభాను రాజీనామా అంటూ ప్రచారం

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. ఇప్పటికీ ఆ పరంపర కొనసాగుతోంది. బుధవారమే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వైసీపీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఇప్పుడు మరో ముఖ్యనేత నేత జగన్‌కు గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమయ్యారు. జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైసీపీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారని ప్రచారం. ఆయన అనుచరులు ఈ విషయాన్ని చెబుతున్నారు. శుక్రవారం నాడు తన రాజీనామా అంశాన్ని బహిరంగంగా ప్రకటిస్తారని జోరుగా చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై.. నియోజకవర్గ కార్యకర్తలతో ఉదయభాను భేటీ అవనున్నారు. వైసీపీని వీడనున్న ఉదయభాను.. జనసేనలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జనసేన అధిష్టానంలో ఉదయభాను చర్చలు జరిపారట. జనసేనాని సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సెప్టెంబర్ 22వ తేదీన ఉదయభాను జనసేన కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే ఉదయభాను.. రెండుసార్లు ప్రభుత్వ విప్‌గా పని చేశారు. బుధవారం నాడు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. పార్టీలో కోటరీ రాజ్యం నడుస్తోందని.. తనను నిర్లక్ష్యం చేశారని బాలినేని ఆరోపించారు. ఇదొక్కటే కాకుండా తాను పార్టీ వీడటానికి అనేక కారణాలు ఉన్నాయని బాలినేని చెప్పుకొచ్చారు. మరోవైపు.. తాను జనసేన అధినేత పవన్‌తో గురువారం భేటీ అవుతానని.. ఆ తరువాత తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పారు. పవన్‌తో భేటీ తరువాత ఆయన జనసేనలో చేరుతారా? మరేం ప్రకటన చేస్తారో అనే ఉత్కంఠ ఏపీ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అంతేకాదు.. ప్రెస్‌మీట్‌పెట్టి వైసీపీకి సంబంధించి మరికొన్ని అంశాలను వెల్లడిస్తానని ప్రకటించారు. మరి ఆయన ఏం చెబుతారు? జగన్‌పై ఎలాంటి ఆరోపణలు చేస్తారోననే ఉత్సుకత అందరిలోనూ ఉంది.

## నర్సంపేటలో మంత్రుల పర్యటన

### మాజీ ఎమ్మెల్యే పెద్ది ముందస్తు అరెస్ట్

వరంగల్,నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి చిన్న విషయానికి ప్రతిపక్షాల నేతలను ముందుస్తుగా అరెస్ట్ చేయడం పరిపాటిగా మారిందని బిఆర్ఎసస్ ఆరోపిస్తోంది. తాజాగా వరంగల్ జిల్లా నర్సంపేటలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ పర్యటించి జిల్లా జనరల్ హాస్పిటల్, ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభించనున్నారు. మంత్రులను అడ్డుకుంటారనే నెపంతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సుదర్శన్ రెడ్డిని అరెస్ట్ చేయడం అన్యాయమని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇలాంటి అరెస్ట్‌లతో ప్రశ్నించే గొంతులను అడ్డుకోలేరన్నారు. అందరినికి కలుపుకొని చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఇలా దొంగచాటుగా చేయడమేంటని ప్రశ్నించారు.

## విద్యార్థులు తినే అన్నంలో రాళ్లు

### అధికారుల నిర్లక్ష్యంపై మంత్రి బండి ఆగ్రహం



రాజన్నసిరిసిల్ల,నీలగిరి వార్త ప్రతినిధి

విద్యార్థులు తినే అన్నంలో రాళ్లు వస్తుంటే ఏం చేస్తున్నారంటూ అధికారులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. విద్యార్థులు తినే అన్నంలో రాళ్లు వస్తున్నాయని చెబుతున్నారు, మన పిల్లలకైతే ఇలాగే తినిపిస్తామా.. అని అధికారులను ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలను మంత్రి సందర్శించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారంటూ వారిని అడిగారు. విద్యార్థులు అన్నంలో రాళ్లు వస్తున్నాయని, టాయిలెట్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు సమస్యను మంత్రికి వివరించారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయులతో మంత్రి సమావేశం నిర్వహించారు. టాయిలెట్లో నీళ్లు రాకపోతే పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటిసారి వచ్చాను కాబట్టి సున్నితంగా చెబుతున్నానని, రెండోసారి వచ్చిప్పుడు ఇలా ఉండదన్నారు. అనంతరం టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ప్రతి ఎంపీ తన పరిధిలోని ఏకలవ్య పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. 2018-19లో దేశవ్యాప్తంగా 50 శాతం ఉన్న ఆదివాసీ గిరిజన ఎస్సీ, ఎస్టీ బ్లాకుల్లో ఏకలవ్య పాఠశాలలను కేంద్రం మంజూరు చేయాలని నిర్ణయించిందన్నారు. 2022లో 20? జనాభా ఉన్న బ్లాకులో కూడా ఏకలవ్య పాఠశాలలో మంజూరు చేసిందని చెప్పారు. దేశవ్యాప్తంగా 728 పాఠశాలలు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 410 పాఠశాలలో విద్యాబోధన కొనసాగుతుందని, 1.20 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. భవన నిర్మాణాలకు రూ.38 కోట్లు, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో రూ.48 కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో 23 ఏకలవ్య పాఠశాలల్లో 8,300 మంది విద్యార్థులు చదువు కుంటున్నట్లు చెప్పారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, వారిలో ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ప్రధాని మోదీ ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



## రేవంత్ భాషను కట్టడి చేయండి

### ఖర్గేకు లేఖ రాసిన హరీష్ రావు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేను బిఆర్ఎస్ నేత హరీస్ రావు డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న అసభ్యకరమైన భాష, నేరపూరిత వ్యాఖ్యలను అరికట్టడంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అనుసరిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సుదీర్ఘ లేఖ రాశారు. భారాస అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి వినియోగిస్తున్న భాష గురించి లేఖలో ప్రస్తావించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై భాజపా చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందన్నారు. దిల్లీలో ఒక రూల్... గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్‌కే చెల్లుతుందని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమని, కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని భారాస నాయకులపై నిరాధార కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని చెప్పేందుకు ఇది నిదర్శనమన్నారు.

## అమరావతికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

### మాజీమంత్రి సోమిరెడ్డి విమర్శలు

అమరావతి నీలగిరి వార్త ప్రతినిధి

రాజధానికి ఎలాంటి పెట్టుబడులు రాకూడదనే లక్ష్యంతో వైకాపా కుట్రలు పన్నుతోందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి సముద్ర నీటి మట్టం కంటే 35 మీటర్ల ఎత్తులో ఉందని తెలిపారు. రాజధానిలో యథావిధిగా కార్యకలాపాలు జరుగుతుండటం చూసి వైకాపా నేతలు ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి మూడో కేజీఎఫ్ అని దుయ్యబట్టారు. ఆయన నోరు అదుపులో పెట్టుకోకుండా సీఎం చంద్రబాబు గురించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కాకాణి అవినీతిపై త్వరలోనే చర్యలు ఉంటాయన్నారు. జగన్ వైఖరితో విసిగిపోయి ఆ పార్టీని పలువురు నేతలు వీడుతున్నారన్నారు. వైకాపా మొత్తం ఖాళీ అయి ఇక ఆ పార్టీలో జగన్, ఆయన భార్య భారతి మాత్రమే మిగిలిపోతారేమోనని వ్యాఖ్యానించారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

# చెంచుకుంట గూడెంలో ఉన్న బోరును రిపేర్ చేసి త్రాగునీరు అందించండి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 19.

పెద్ద దోర్నాల మండలం కొర్రపోలు పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి చెంచుకుంట గూడెంలో తాగునీ టీ బోరు ప్రక్కన బిఎస్ఎన్ఎల్ టవర్ ను నిర్మించారు. ఆ టవర్ వల్ల త్రాగు నీటి బోరుకు నీళ్లు రాకుండా బోరు బ్లాక్ అయిపోయింది. తాగునీరు లేక గూడెం నివాసులు చెంచు గిరిజనులుఅనేక ఇబ్బందులు పడుతున్నారు.కావున తాగునీటి బోరునురిపేరు చేయించి, చెంచు గిరిజనులకు త్రాగునీటి సమస్యను అధికారులు పరిశీలించాలని,ఇప్పటికైనా సంబంధిత అధికారులు,స్పందించి తాగునీటి సమస్యను వెంటనే బహిష్కరించి,చెంచుకుంట గూడెం చెంచు గిరిజనులకు త్రాగునీటిని అందించాలని అల్లూరి సీతారామరాజు ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ధ్వంసం.వెంకటేశం ఒక ప్రకటనలోగురువారం తెలిపారు.

# అశ్వారావుపేట టు భద్రాచలం రోడ్‌కు మహర్దశ

ఏలూరు,నిలగిరి వార్త ప్రతి నిది

భద్రాచలంనా ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు పట్టించుకోని గత ప్రభుత్వం అంతిమంగా కూటమి ప్రభుత్వంలో అస్వరావుపేట టు భద్రాచలం రోడ్డుకు మహర్దశ నేడు మొదలు పెట్టిన గుత్తేదారు కుకునూర్ అస్వరావుపేట నుండి భద్రాచలం వెళ్లే ప్రయాణికులు మరియ స్థానికులు ఈ రోడ్ పైన ప్రయాణం చేయాలి అంటే గత10ఇయర్స్ నుండి చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా మా ముంపు మండలాల రోడ్డు వ్యవస్థ మారడం లేదు అనే నానుడి ప్రజల్లో ఉన్నది. ప్రభుత్వం ఏర్పడక ముందు ఎలక్షన్ ప్రచారంలో ఏలూరు ఎంపీపుట్ట మహేష్ మరియు పోలవరం ఎమ్ ఎల్ ఏ చిర్రి బాలరాజు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టే సమయం వచ్చింది గత నెలలో కుకునూర్ టీడీపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగు మంగళగిరి టీడీపీ పార్టీ ఆఫీస్ కు వెళ్లి బాబు అప్యాయంగా పలకరించగానే సర్ నాకు మా రోడ్ వెపించండి అని చెప్పడం జరిగింది అలా మొదలు పెట్టుకుని నేటికి ఒక కొలిక్కి రావడం చాలా సంతోషం వైస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో పోసిన 4కోట్ల బిల్లుకి డబ్బులు రావడం మిగతా దానికి బిల్లుఅనుమతి రావడంపట్ల కుకునూర్ మండలప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వెంకటాపురం నుండి లంకాలపల్లివరకు ఉన్న మొత్తం రోడ్డు కు టెండర్ వేయడం పనులు ఈరోజు మొదలు పెట్టడం, ద్వారా ఈ రోడ్ కు మహర్దశ పట్టనుంది.ఈ రోడ్డు ను మార్చి15కల్లా వేసి ముంపు ప్రజలకు గిఫ్టుగా ఇస్తానని రోడ్డు ప్రధాన గుత్తేదారు మల్లికార్జున మరియు హలీం తెలిపినారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ పోలవరం ఎమ్ ఎల్ ఏ చిర్రి బాలరాజు కుకునూర్ టీడీపీ అధ్యక్షుడు ములిశెట్టి నాగు కుకునూర్ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి యూగందర్ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సమాచార హక్కు చట్టం2005 పైన అవగాహన కార్యక్రమం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 19.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల లో20-9-2024 తేదీన శుక్రవారం మధ్యాహ్నం2-30 గంటలకు ఎంపీడీవో కార్యాలయం నందు, మండల వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవ సాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గురు వారం ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు,మరియు రైతులు, అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ కోరారు.

# హోమ్ గ్రౌండ్ బాక్స్ క్రికెట్ ఘనంగా ప్రారంభోత్సవం



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 19):

శారీరక ధృఢత్వాన్ని క్రీడలు ఎంతో దోహదపడుతాయని పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం వైస్ చైర్మన్ చామ సంపూర్ణ శేఖర్ రెడ్డి అన్నారు.గురువారం పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధి పెద్ద అంబర్ పేట పసుమాముల రోడ్లో హోమ్ గ్రౌండ్ బాక్స్ క్రికెట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి లుగా వైస్ చైర్మన్ చామ సంపూర్ణ శేఖర్ రెడ్డి , బ్యాంకు డైరెక్టర్ మహేందర్ రెడ్డి లు హాజరై ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధృఢత్వాన్ని దోహద పడతాయని, యువత శారీరకంగా ధృఢంగా మానసింగా ఉల్లాసం కోసం ఆటలు ఎంతో ప్రాముఖ్యతమని అన్నారు. యువకులు కాసేపు క్రికెట్ ఆడితే మానసికంగా ధృఢంగా ఉంటారని వారికి ఈ ప్రాంతంలో ఈ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసినందుకు నిర్వాహలకును వారు అభినందించారు. అనంతరం నిర్వాహకులు దొండ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... మావద్ద క్రికెట్ గ్రౌండ్ గంటకు 500 రూపాయలు రెంటు తీసుకుంటామని, అదే విధంగా వచ్చిన క్రీడాకారులకు ఫుడ్డు, స్నాక్స్ ,టీ తదితర వంటివి అందజేయబడతాయని, పరిసర ప్రాంతాల వాసులు క్రికెట్టు గ్రౌండ్ ను వినియో గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు వద్దేపల్లి విద్యా విజేందర్రెడ్డి ,పసుల రాజేందర్ , కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి,దండెం కృష్ణారెడ్డి, పాశం అర్చన దామోదర్, మజీద్ పూర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ , తదితరులు పాల్గొన్నారు.




NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు శుక్రవారం 20-09-2024






# త్రాగునీటి బోర్లను పరిశీలించిన ఎర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ. నవీన్ కిషోర్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 19.



పెద్ద దోర్నాల మండలం, మండల కేంద్రమైన పెద్ద దోర్నా ల లో భూగర్భ జలాలు ఎండిపోయి, కొన్నిచోట్ల బోర్లు మర మ్మతులతో నిలిచి పోవడంతో, త్రాగేందుకు గుక్కెడు నీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎర్రగొండ పాలెం ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ.నవీన్ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. భ్రమరాంబికా దేవి. పెద్ద దోర్నాల మేజర్ పంచాయితీ కార్యదర్శి మోహన్ రావు లు స్థానిక ఎస్సీ పాలెం లోని బోర్లను గురువారము పరిశీలించారు. ఎస్సీ పాలెం లోని మూడు బోర్లను పరిశీలించి,భూగర్భ జలాలు ఎండిపోవడంతో, బోరు లోనికి ఎన్ని పైపులు వేసినప్పటికీ సుక్క నీరు కూడా రాకపోవడంతో, ఎస్సీ.పాలెం ప్రజలు నీటి కోసము అనేక ఇబ్బందులు పడుతున్నామని, నీళ్లు తెచ్చుకునేందుకు కూడా సౌకర్యం లేదని అధికార దృష్టికి నీటి సమస్యను గురించి వివరించారు. వెంటనే స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ డి. ఈ.నవీన్ కుమార్ మాట్లాడుతూ వెంటనే మరమ్మతులు చేయించి నీటిని సరఫరా చేసేందుకు ఖుషి చేస్తామనఅన్నారు. నీటి సమస్య ఎక్కువగా ఉన్న గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, మిద్దె.రంగస్వామిని,పందిటి. కిరణ్ ను అడిగి వివరాలు తెలుసుకున్నామన్నారు. మరియు ఫారెస్ట్ గెస్ట్ హౌస్ కు వెళ్లే దారిలో గల రెండు బోర్లను పరిశీలించామన్నారు.ఇటీవల వేసిన మాల పాలెం లో బోరు ను కూడా పరిశీలించామన్నారు. ఈ బోరుకు పైపులు వేసి నీరు వచ్చేందుకు ప్రయత్నం చేసి ప్రజలకు తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ. నవీన్ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. భ్రమరాంబికా దేవి, పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గ్రామ సచివాలయ సిబ్బంది శేషి రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ గోవిందమ్మకు న్యాయం జరిగేంతవరకు ఆగదు ఈ పోరాటం

## చలో కలెక్టరేట్ అంటూ ముక్తకంఠంతో గర్జించిన దళిత ప్రజా సంఘాలు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (19 సెప్టెంబర్ )

ఈవిధంగా సందర్భంగా దళిత ప్రజాసంఘాల నాయకులు మా ట్లాడుతూ దళిత గోవిందమ్మను వివస్త్రను చేసి ఘటన యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకునేలా ఉంది.ఈ ఘటనలో స్త్రీలు ఒక స్త్రీ పట్ల అనుసరించిన తీరు యావత్ స్త్రీ సమాజమే సిగ్గుపడేలా ఉంది.కర్నూలు జిల్లా, పెద్దకడుబూరు మండలం, కల్లుకుంట గ్రామంలో 2023 ఫిబ్రవరి 14 న మాదిగ కులా నికి చెందిన ఈరన్న, చాకలి కులానికి చెందిన నాగలక్ష్మి లు కులాంతర వివాహం గ్రామ పెద్దల సహకారంతో పెళ్లి చేసు కోవడం జరిగింది. దీనిని జీర్ణించుకోలేని బీసీ కులాల వారు అందరూ కలిసి కక్షతో ఒక పథకం ప్రకారం ఊర్లోకి వచ్చిన దళిత గోవిందమ్మను బీసీ మహిళలందరూ కలిసి స్తంభాన్నకి కట్టేసి వివస్త్రను చేశారు.ఈ ఘటన లో పాల్పడిన మరికొంత మంది నిందితులను తక్షణమే ఫైర్ లో చేర్చి అరెస్టు చేయాలి అని అదేవిధంగా

1. సెక్షన్లు బి.ఎన్.ఎస్ 109 (2), 61( 1),(2), మరియు ఎస్సీ ఎస్టీ 2015. 3 (2) (ఎ%). క్రింద కేసు నమోదు చేయాలి. గోవిందమ్మ కుటుంబానికి ప్రాణా రక్షణ కల్పించాలి అదేవిధంగా ఈ కేసును సుమోటోగా తీసుకొని నిష్పక్షపాతంగా బాధితురాలకి న్యాయం చేయాలి అడిషనల్ స్థాయి నుండి



అధికారులు చే విచారణ చేపట్టాలి .

గ్రామాల్లో నిరంతరం పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలి. బాధిత మహిళ గోవిందమ్మ, చెప్పిన ప్రకారం అసలైన ముద్దా యిలందరిని ఎఫ్ఐఆర్ లో చేర్చాలని. కలెక్టరేట్ ఎదుట జిల్లా నుంచి తరలివచ్చిన వందలాదిమంది దళిత నాయకులు కార్య కర్తలు అందురు కలిసి కలెక్టట్ ఎదుట ధైర్యంగా ధర్నా చేయ డం జరిగింది. తదనంతరం దళిత జేఏసీ నాయకులందరూ మహారాజశ్రీ గౌరవనీయులైన కర్నూలు జిల్లా సర్వోన్నత అధికారైనటువంటి కలెక్టర్‌కి దళిత ప్రజా సంఘాలు జిల్లా నాయకులు అయిన జయన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర దాది పోగు నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ జయన్న జయరాజు కృపయ్య గుండు పోగుల రంగన్న (అలియాస్) నేపాల్ మాదిగ, రాజు



ఎస్కేల్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ప్రశాంత్ లక్ష్మీనారాయణ, సమతా సైనిక దళ నాయకులు రంగయ్య, మాలమహానాడు నాయకులు నరసన్న, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు బతు కమ్మ ఛార్లెస్ అందరూ కలిసి కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందికోన ఈరన్న, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయ కులు జయరాజ్,కృపాయ్య, రాజు,ఏజేకల్,ఖలేబూఅదే విధంగా పెద్దకడూబూరు గ్రామ దళిత ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

మట్టిలో మాణిక్యం సముద్రాల ధనంజయ లక్ష్మి

ప్రతి వ్యక్తి ఒక రోల్ మోడల్ కావాలి

గ్రంథాలయాలను అలవాటు చేసుకోవాలి

సేవలోజీవితం తరిస్తున్న ధనుంజయ

లయన్స్ క్లబ్ తన జీవితాన్ని మార్చింది

తల్లిదండ్రులకు మించిన దైవం లేదు

కన్న తల్లిదండ్రులను పుట్టిన ఊరును ఉన్న దేశాన్ని మరవరాదు

సహాయం చేసిన వారిని దేవుడులా చూస్తారు

నిజాయితీ తో జీవితాన్ని కొనసాగించాలి

సంపాదన కోసం జీవించకూడదు జీవించడానికి సంపాదించాలి

దేవరకొండ నీలగిరి వార్త



గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం పెంపొందించుకొని విద్యార్థిని లు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని లయన్ సము ద్రాల ధనంజయ లక్ష్మి అన్నారు. దేవరకొండ గిరిజన బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో అదనంగా ఐదు బీరువాలు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్వేత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయాన్ని కళాశాలకు అంకితం చేశారు కళాశాల అధ్యాపక బృందం దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మా ట్లాడుతూ విజ్ఞానాన్ని ఎవరు దొంగిలించలేరని విజ్ఞానం కోసం ప్రతి విద్యార్థి నిత్య విద్యార్థిగా మారాలని ఆయన తెలిపారు



లయన్స్ క్లబ్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. అంతకుముందుకు కళాశాల ఆవ రణలో మొక్కలు నాటారు.స్థానిక ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ ధనుంజయ మట్టిలో మాణిక్యం అని ఆయన సంపాదనలో ఎక్కువ భాగం సామాజిక సేవా కార్యక్ర మాలకే ఖర్చు చేశారని సమాజసేవలో తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు సముద్రాల ధనంజయ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వి.వి. రామారావు వరలక్ష్మి, ఇమ్మడి చంద్రకళ,సముద్రాల రాకేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి,డాక్టర్ శ్యామల, లైబ్రరీ అండ్ రాధా సత్యవతి దివ్య చంద్రశేఖర్ సునీత రాణి, మంజుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్‌కి అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

భక్తులకు సులభంగా వేగంగా దర్శనం కల్పించాలి

హాజరైన మంత్రులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు అభివృద్ధి పనుల పురోగతి పై అటవీ దేవాదాయ శాఖ మంత్రి ఆయా శాఖల మంత్రులు కొండా సురేఖ పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ తో కలిసి గురువారం సచివాలయంలోని దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు వేగంగా, సులభంగా దర్శనం జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆలయానికి ప్రత్యేకంగా ఆర్కిటెక్ట్ నియమించి పక్కా ప్లాన్ ప్రకారం ఆలయ నిర్మాణానికి సమగ్ర



ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఆలయానికి ఇప్పటికే కేటాయించిన రూపాయలు 50 కోట్లతో శృంగేరి పీఠం వారి అనుమతి పూర్తి అయిన సందర్భంగా పనుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా ఆలయ పనులు పూర్తయిన తర్వాత బ్యాంకు లాకర్ లో ఉన్న బంగారంతో రాజన్న ఆలయాన్ని బంగారం తాపడంతో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. రాజన్న సన్నిధిలో కార్తీక మాసం సందర్భంలో ప్రతీ సోమవారం కోటి దీపోత్సవం నిర్వహించెల చూడాలని పేర్కొన్నారు..

## మాదిగల మేలుకోలుపు యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్



**జహీరాబాద్ నీలగిరి వార్త 19:**
తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్.పిడామర్తిరవి అధ్వర్యంలో మాదిగల మెలుకోలుపు యాత్రను మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరైన జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగలకు న్యాయమైన వాటా దక్కేవిదంగా యాత్ర కోనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవని సతీష్ మాదిగ, మేరి మాదిగ, మాదిగ ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేదశ్రీ జ్యువెలరీ గోల్డ్ వర్క్స్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**నీలగిరి వార్త /సెప్టెంబర్ 19 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**
వేములపల్లి ఎన్ఎస్పి క్యాంపు శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వేదశ్రీ జ్యువలరీ గోల్డ్ వర్క్ ప్రోప్రైటర్ జిల్లేపల్లి సంతోష్ లిఖిత దంపతులు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యువసేన కమిటీ సభ్యులు కోటేష్ నవీన్ రెడ్డి సాయి శశి రవి సంతు నాగరాజు సాయి అలివేలు అనిత సుకన్య భక్తులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికల విధానం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

### కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరికాదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**



జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.

## జిల్లాలో గణేష్ నవరాత్రులు ఉత్సవాలు, నిమర్జనం ప్రశాంతం

**భవిష్యత్తులో కూడా ఇలాగే అందరూ కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుకోవాలి.**

**పోలీసు శాఖ తరపున ప్రజలకు, ఉత్సవ కమిటీలకు ధన్యవాదాలు, అభినందనలు.**

**- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**



సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శోభాయాత్ర గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎలాంటి వివాదాలు లేకుండా అధికారుల సూచనల మేరకు గణేష్ నవరాత్రులు, శోభాయాత్ర, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకున్న ప్రజలకు, భక్తులకు, ఉత్సవ కమిటీలకు, సమన్వయంతో పని చేసిన అధికారులకు, ఏర్పాటు చేసిన సిబ్బందికి పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదని తెలిపారు. ఇలాంటి సంస్కృతిని భవిష్యత్తులో కొనసాగించి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. సమన్వయంతో పని చేసిన అధికారులు అందరికీ, బందోబస్తు విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ నీలగిరి వార్త 19:**
జహీరాబాద్ పట్టణములో గురువారం మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించ్చారు. ఈ వేడుకలకు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి ని మిలాద్ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ఈద్గా మైదానం నుంచి ర్యాలీని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సాముహిక వివాహాలు చేసుకున్న జంట పెళ్లి కుమారులను ఆశీర్వదించ్చారు. అనంతరం డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మిలాద్ కమిటీ సభ్యులందరికీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన మత పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమీల్లోద్దిన్, అక్బర్ అలీ, నర్సింహా రెడ్డి, ముబిన్, బర్కత్ అలీ, అత్తర్



గౌరీ, జహీర్ హరబ్బి, ఇమ్మామ్ పటేల్, శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్, నరసింహా యాదవ్, రాజు కుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణాన్ని స్వచ్ఛ హీ సేవా 2024 స్వచ్ఛ మెదక్‌గా పరిశుభ్రతగా తీర్చిదిద్దుతాం



### మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్



**నీలగిరి వార్త మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 19:**
మెదక్ మున్సిపల్ పట్టణంలో స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కెజివిబి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగ విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయడంతో పాటు విద్యార్థులతో శ్రమ దానం కూడా చేయించడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమదానం చేయాలని, తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి ప్రతి వార్డులోకి వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని, స్వచ్ఛతపై ప్రచారాన్ని నిర్వహించాలని, మెదక్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని, పరిశుభ్రత కోసం పట్టణ ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వాములై పట్టణాన్ని స్వచ్ఛ మెదక్ గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్,హెల్త్ అసిస్టెంట్ మహేష్ మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్ దవులయ్య,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వెంకటేష్, శానిటరీ జవాన్,శేఖర్,మున్సిపల్ సిబ్బంది కేజీవీబీ స్కూల్ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదారం గ్రామాన్ని సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వ వైద్య అధికారి



**నీలగిరి దినపత్రిక జిన్నారం సంపాదకులు**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామంలో స్థానిక నాయకులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ కలిసి మండల వైద్యాధికారినీ నిన్న కలిసి మాదారం గ్రామంలో వారానికి ఒక్కరోజు ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని కోరినారు. స్పందించిన మండల వైద్య అధికారి మాదారం ప్రజలకు ఉచితంగా అన్ని పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినారు . వారానికి ఒక రోజు గురువారం నాడు ఉదయం 9:00 గం,,ల నుండి సాయంత్రం 4:00 గం,,ల వరకు అందుబాటులో ఉండి మీ మాదారం గ్రామానికి వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్, సీతారాం యాదవ్, సీతారాం సింగ్ రాజు సింగ్, రామకృష్ణ, కుమార్, రాజు, దుర్గసింగ్, బజరంగంగ్ సింగ్, నర్సింలు, సుదర్శన్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## రైతన్నలకు అనువైన నేస్తం ఐషర్ ట్రాక్టర్

### ఐషర్ ట్రాక్టర్ షోరూం ప్రారంభించిన కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
రైతన్నలకు అనువైన నేస్తం ఐషర్ ట్రాక్టర్ అని ఐచర్ ట్రాక్టర్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ హైవే వద్ద జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, డీలర్ మొరిశెట్టి ఉపేందర్ యాజమాన్యంలో నూతన హంగులతో ఏర్పాటు చేసిన ఐషర్ ట్రాక్టర్ షోరూం ను కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సోమ శేఖర్, రీజనల్ మేనేజర్ రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఆదరణ పొందిన ఐషర్ కంపెనీ ట్రాక్టరు షోరూం సూర్యాపేట లో ప్రారంభం చేయడం సంతోషంగా వుందని అన్నారు. మార్కెటింగ్ సిబ్బంది షోరూం యాజమాన్యం సమన్వయంతో పనిచేసి ట్రాక్టర్ ల అమ్మకాలు పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా స్పేర్ పార్ట్స్ డివిజన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన అతిధులను షోరూం యజమాని మొరిశెట్టి ఉపేందర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు మొరిశెట్టి శ్రీనివాస్, కక్కిరేణి చంద్రశేఖర్, కర్నాటి నాగేశ్వరరావు, రాచర్ల వెంకటేశ్వర రావు, కుక్కడపు శ్రీనివాస్, నిర్వాహకులు మొరిశెట్టి ఉపేందర్ శ్రీదేవి , కంపెనీ ప్రతినిధులు మరళి, రాంమోహన్, నాగబాబు కంపెనీ స్థానిక షోరూం సిబ్బంది షరాఫ్, రవి, సాగర్, రామలింగ రాజు, సతీష్, నరేష్ రెడ్డి, చిట్టి, డీలర్లు, మెకానిక్ లు , రైతులు పాల్గొన్నారు.



## వికలాంగుల పెన్షన్ రూ 6000లకు పెంపు, విద్యా, ఉపాధి అవకాశాల కోసం పోరాటం

**జహీరాబాద్ నీలగిరి వార్త 19:**



వికలాంగుల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు కోసం పోరాడుతున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు సెప్టెంబర్ 22నాడు కేవల్ కిషన్ భవన్‌లో జరుగుతున్నవి. వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, పెన్షన్ తప్ప ఇతర ఎలాంటి పథకాలు వికలాంగులకు అందడం లేదని నరసింహులు జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు తెలిపారు. విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ అమలు కావడం లేదని, జిల్లాలో వేలాది ప్రయివేట్ పరిశ్రమలు ఉన్న వికలాంగులకు ఉపాధి కల్పించడం లేదు. పరిశ్రమల కాలుష్యం వలన పఠాన్ చేరు నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల్లో అనేక రకాల అంగవైఖల్యాలతో పిల్లలు పుడుతున్నారని అన్నారు. వికలాంగులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా మహాసభల్లో సంగారెడ్డి జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కార్యదర్శి యం.అడివయ్య, ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.మాణిక్ హాజరు అవుతున్నారు. కావున జిల్లాలోని అన్ని మండలాల నుండి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎన్ పి ఆర్ డి సంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

## గణేష్ నిమజ్జనోత్సవంలో గాయపడిన యువకుడుని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ నీలగిరి వార్త 19:**
జహీరాబాద్ పట్టణంలో జరిగిన గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో గణేష్ నిమజ్జనం చేస్తుండగా శాంతినగర్‌కు చెందిన ఇంగోలి జగదీష్‌కు కుడి చేయి వేళ్ళు నలిగిపోయి గాయపడినందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి జగదీష్ కుటుంబానికి గురువారం వారి ఇంటికి విచ్చేసి పరామర్శించారు. కుటుంబ సభ్యులు మా కుమారుని ఆదుకోవాలని డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి ని కోరారు. దానికి స్పందిస్తూ గాయం మానిన తర్వాత స్థానికంగా ఉన్న పరిశ్రమలలో తగిన ఉద్యోగాన్ని ఇప్పిస్తానని అన్నారు. అదేవిధంగా చికిత్సకు అయ్యే ఖర్చులను తనే చెల్లిస్తానని కుటుంబ సభ్యులను వోదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాములు నేత, సీనియర్ నాయకులు గడిల శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ జె. మాధవరెడ్డి, నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, నగేష్, మధుసూదన్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పంపిణీ

### ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలువురు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .ఈ కార్యక్రమంలో పలువురు మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరి కుటుంబానికి అండగా నిలబడ్డ "వడ్ల నందు"

### గతంలో కుండా అదే గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డికి ఆర్థిక సహాయంతో వెన్నంటే ఉన్నారు.



**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
బంట్వారం మండల పరిధి సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన జి.మహేశ్వరి రెండు కిడ్నీల సమస్యతో సహాయం కోసం వేచి చూడగా, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు" బీరంగూడ లోని శ్రీ వేద హాస్పిటల్ యాజమాన్యాన్ని సంప్రదించి దాదాపు 10 లక్షల వరకు అయ్యే వైద్య ఖర్చులు 6 లక్షల 50 వేల వరకు(6,50 000/- )తగ్గించి వడ్ల నందు వంతుగా 1,00,000/- లక్ష రూపాయలు మరియు టెస్టులు చేయిస్తాను అని , ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్ఐ బొజ్జ మహేష్



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 19:
28 న నిర్వహించే లోక్అదాలత్ ను ఎల్లారెడ్డి మండలంలోని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ.బొజ్జ మాహేష్ అన్నారు. గురువారం ఎస్ఐ మీడియాతో మాట్లాడుతూ...లోక్ అదాలత్ లో సమస్యను సత్వరంగా పరిష్కరించుకోవచ్చున్నారు. కక్షిదారులు రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్, సివిల్, చిన్న చిన్న కుటుంబ కలహాలు, సరిహద్దు వివాదాలు, దొమ్మి కేసులు మొదలైన వివాహ, కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాదాలు, చిట్ ఫండ్స్, ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్ కేసులు ఇతర కేసులపై లోక్అదాలత్ వేదిక ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా విముక్తి చెందాలంటే లోక్ అదాలత్ లో రాజీ మార్గం ఎంచుకోవడం ఉత్తమం అన్నారు. కక్షిదారులు రాజీ కుదుర్చుకొని నేర రాహిత మండలంగా తీర్చిదిద్దాలన్నారు. కేసులలో ఇరుక్కొని కోర్టుల చుట్టూ సంవత్సరాలుగా తిరిగే బదులు లోక్ అదాలత్ లో రాజి చేయదగిన కేసులలో పోలీసు అధికారులు, పెద్దల సమక్షంలో మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోని ఇరువురి మధ్య సఖ్యత పెంచుకోవచ్చున్నారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని నాగిరెడ్డిపేట్ మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న శ్రీనివాస్ కుటుంబసభ్యులు శాసనసభ్యులు మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా మదన్ మోహన్ వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 75,000 రూపాయల ఎల్ఓసి ఇవ్వడం జరిగింది.

## రేవంత్ రెడ్డి సాహసోపేతమైన ముఖ్యమంత్రి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి పట్టణంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో ముందుకెళ్తుందని ఆయన నాయకత్వానికి తిరుగు లేదని. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో రేవంత్ రెడ్డికి సాటి ఎవరురారని ఉదాహరణకు హైడ్రా విషయంలోనే సొంత సోదరునికి కూడా నోటీసులు పంపారని. ఎంత పెద్ద బడా బాబులైనా వదిలిపెట్టడం లేదని రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని విషయాల్లో ఎవరికి భయపడకుండా నిర్ణయం తీసుకుంటుందని. రేవంత్ రెడ్డి మరో 20 ఏళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటాడని జోష్యం కైలాస్ శ్రీనివాసరావు చెప్పడం జరిగింది.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత సచ్చిదానంద శాస్త్రి మృతి పట్ల కళాకారుల సంతాపం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
సినారే కళామందిరం వేములవాడ నందు పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట సచ్చిదానంద శాస్త్రి మృతి పట్ల కళాకారులు శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాల మౌనం పాటించనైనది అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ భగవద్ తార్ పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట సచ్చితానంద శాస్త్రి మృతి తీరంలోటు అన్నారు శాస్త్రి కథగానం జన రంజకంగా సాగేదానికి గుర్తు చేశారు రాజన్న ఆలయంలో 70 ఏళ్లుగా జరుగుతున్న సద్గురు త్యాగరాజా స్వామి వారి ఆరాధన మహోత్సవాలు ఏట ఆయన హరికథ ఉంటుందని గుర్తు చేశారు తొలిసారిగా పద్మశ్రీ అవార్డును అందుకున్న గొప్ప కళాకారుడు శాస్త్రి అని అన్నారు వేలాది హరికథ ప్రదర్శనాలు ఇచ్చారని గుర్తు చేశారు ఈనెల 27వ తేదీన హరిహర కళాభవన్ సికింద్రాబాద్ నందు జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గణ సన్మానగోడ పత్రికలను రాజన్న జిల్లా కో కన్వీనర్లకు మరియు 13 మండల అధ్యక్షులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమైక్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు నృత్య కళానికేతన్ కార్యవర్గ సభ్యులు మామిళ్ళ సత్తయ్య మిద్ద వినీతు గాయకులు వదిన రవి గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల కో కన్వీనర్స్ మారుపాక శంకరు బుర్రి శంకరయ్య చిలుముల రమేష్ చారి గుమ్మడి రాజెశం గౌడ్ చందుర్తి మండల సాంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజ్యం బోయిన్పల్లి మండల సాంస్కృతి కళా సమైక్య ప్రధాన కార్యదర్శి బిల్ల వెంకటనరసయ్య వేములవాడ నృత్య కళానికేతన్ కార్యవర్గ సభ్యులు అన్నారపు హరీష్ వెంకన్న తదితరులు కళాకారులు పాల్గొన్నారు.



## వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలి

### బి జె పి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్



తిరుమలాయపాలెం/ సెప్టెంబర్19/నీలగిరి వార్త:
గత 15 రోజుల క్రితం కురిసిన వర్షాల వల్ల పత్తి పంటకు ఎర్ర తెగులు సోకిందని,రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం అందించాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో పర్యటించిన వారు ఎర్రబారిన పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా పత్తి 2500 ఎకరాలు,వరి 2600 ఎకరాలు,మిర్చి 1730, పెసర 150 ఎకరాలు నష్టపోయారని వ్యవసాయ అధికారుల క్షేత్ర పరిశీలనలో తేలిందని ఆయన అన్నారు. పెట్టుబడి కోసం లక్షల రూపాయల అప్పు తెచ్చి పెడితే రైతులకు చివరికి కన్నీరు మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.పత్తి పంట కొన్నిచోట్ల ఎర్ర తెగులు బారిన పడగా, మరికొన్నిచోట్ల వర్షం నీరు నిల్వ ఉండటంతో మొక్కలు చనిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ సామాన్ నిర్విరామంగా రైతులకు సంవత్సరానికి మూడు విడుదలగా 6 వేల రూపాయలు అందిస్తున్నదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి రాగానే రైతుబంధును నిలిపివేసిందని ఆయన అన్నారు. పంటలకు పసల్ బీమా పథకం అమలు చేస్తే రైతులకు ఇప్పుడు ఈ దుస్థితి వచ్చేది కాదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పత్తి మిర్చి ఇతర పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని లేనియెడల బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని అన్నారు.

## హెలిప్యాడ్ స్థలాన్ని సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త
నల్గొండ జిల్లా ఎస్ ఎల్ బి సి టన్నెల్ పెండింగ్ ప్రాజెక్టును సందర్శించి, ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు, నాగర్ కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ శాఖ అధికారులు విచ్చేయుచున్న సందర్భంగా నేడు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలాన్ని మరియు సభ స్థలాన్ని పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .
వారితో పాటు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమేటి రవి ప్రసాద్ శర్మను అభినందించిన ఎమ్మెల్యే

### ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫౌండేషన్ అండ్ అమెరికన్ రీసర్చ్ ఆర్గనైజేషన్ ద్వారా ఆస్ట్రో పురోహిత అవార్డు అందుకున్న రవి ప్రసాద్ శర్మ





దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ శర్మ కి ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫౌండేషన్ అండ్ అమెరికన్ రీసర్చ్ ఆర్గనైజేషన్ ద్వారా ఆస్ట్రో పురోహితు అవార్డు అందుకున్నారు. నేడు దేవరకొండ స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసమానమైన ప్రతిభాను కనబరుస్తూ ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రతిభ కలిగినటువంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారని ప్రతి ఒక్కరూ తమ రంగంలో మరింత ప్రతిభను కనబరిచే విధంగా ముందుకు వెళ్లాలని తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని బ్రాహ్మణులు ఎలాంటి సమయంలోనైనా తను నేరుగా కలవచ్చని తమ సమస్యలు చెప్పుకోవచ్చు అని ఆయన బ్రాహ్మణ సంక్షేమం కోసం ఈ ఏడాదిలో శుభవార్త విననున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కురుమేటి వంశీకృష్ణ గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ ఉపాధ్యక్షులు బుద్ధ సాయి విశ్వనాథ్ శర్మ సహాయ కార్యదర్శి గంప శశి కుమార్ శర్మ సురభి సత్యనారాయణ శర్మ ప్రభాకర్ శర్మ నరహరి రావు సంఘ సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం 2025 లో భాగంగా బూత్ స్థాయి అధికారులచే ఇంటింటి సర్వే ప్రారంభం అయింది అని దీనిలో భాగంగా 98.3% సర్వే పూర్తి అయిందని తెలిపారు అదే విధంగా సర్వేలో వచ్చిన ఫారం 6 7 మరియు 8 ల వివరాలను గురించి చర్చించారు. మరణించిన ఓటర్ల, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు గురించి వివరించారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల లోకేషన్ ల మార్పిడి మరియు కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఇట్టి సమావేశమునకు రాజకీయ పార్టీల ప్రతినిధులు మైలారం రాము బిఆర్ఎస్ నిత్యానందరావు కాంగ్రెస్ హనుమండ్లు బీజేపీ రామస్వామి గౌడ్ వెంకటేశం టీడీపీ మున్సిపల్ కమీషనర్ సంపత్ మరియు నియోజక వర్గం లోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ వారోత్సవాలులో రక్తహీనత పై అవగాహన

### ముఖ్యఅతిథిగా హాజరైన వేములవాడ సిడిపివో సౌందర్య





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
పోషణ అభియాన్ వారోత్సవాలులో భాగంగా పోషణ మాసం సందర్భంగా రుద్రంగి మండలం అడ్డబోర్ తండా చింతామణి తండా మరియు రుద్రంగి గ్రామ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు బాలింతలకు పిల్లలకు మరియుకిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. రక్తహీనతతో ఉన్న గర్భవతులు బాలింతలు మరియు పిల్లలు వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఐసిడిఎస్ అధికారి సిడిపిఓ సౌందర్య మరియు ఏసిడిపిఓ సుచరిత ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎం రాజేశ్వరి విజయ కృష్ణవేణి మరియు కవిత మరియు అంగన్వాడీ టీచర్స్ మరియు ఆశలు పాల్గొనడం జరిగింది.

వేములవాడ మండలం రుద్రవరంలో
అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు బాలింతలకు పిల్లలకు మరియు కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది.రక్తహీనతతో ఉన్న గర్భవతులు బాలింతలు మరియు పిల్లలు కు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత అంగన్వాడి టీచర్ విజయ హెల్త్ సుప్రవైజర్ శోభారాణి ఏఎన్ఎం పద్మ రాణి ఆశ వర్కర్లు సుజాత పుష్పలత గర్భిణీ స్త్రీలు బాలెంతను పుష్కర బాలికలు పిల్లలు పాల్గొన్నారు.





రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామంలో గణనాథుని ఒడిలో చిన్ని బాలుడు

## పోషణ్ అభియాన్ మాసంలో అంగన్వాడి సెంటర్ వారోత్సవాలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
పోషణ్ అభియాన్ మాసంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు బాలింతలకు 0-5 సంవత్సరాల పిల్లలకు10 నుండి 12 సంవత్సరాల బాలి కలు బ్లడ్ టెస్ట్ చేయడం జరుగింది బోయినపల్లి మండలంలో విలసాగర్ బూరుగుపల్లి కొత్తపేట గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో బ్లడ్ టెస్ట్ చేయడం జరిగింది ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్లు శంకరమ్మ నిర్మల హెల్త్ సూపర్వైజర్ కృప ఏఎన్ఎం లు సునీత ప్రేమలత ఆశాలు అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి శైలజ లక్ష్మీబాయి వజ్రమ్మ కవిత బూరుగుపల్లి అంగన్వాడి టీచర్లు పుష్ప రాజేశ్వరి కొత్తపేట అంగన్వాడి టీచర్ మరియా కార్యదర్శులు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తల్లులు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నూకలమర్రి పాఠశాలలో మండల స్థాయి ఎస్జిఎఫ్ ఆటలు ప్రారంభం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రూరల్ మండల ఎస్జిఎఫ్ గేమ్స్ నూకలమర్రి పాఠశాలలో కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ విభాగాలలో ఈరోజు గురువారం ప్రారంభించడం జరిగింది నూకలమర్రి ప్రధానోపాధ్యాయులు సదానందం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎస్జిఎఫ్ కన్వీనర్ రమేష్ వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి రవీందర్ రావు హమీద్ శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు కొనసాగించాలని ముఖ్యమంత్రిని కలిసిన వైశ్య నాయకులు





నీలగిరి వార్త హైదరాబాద్:
తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయమునకు కొనసాగించుటకు వినతిపత్రం ఇచ్చిన వైశ్య నాయకులు. వినతిపత్రం సమర్పించిన నాయకులలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త, మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా, మడిపడిగే రాజు గుప్తా, మరియు పొట్టి శ్రీరాములు మనుమరాలు కూడా పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా ఆరోగ్యశ్రీ మిత్రాల నిరసన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు కామారెడ్డి జిల్లా ఆరోగ్యశ్రీ మిత్రాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఆరోగ్య మిత్రాలు గత 16 సంవత్సరాల నుండి ఆరోగ్యశ్రీ ఉద్యోగాలు నిర్వర్తిస్తూ స్కిల్ ఎంప్లాయిస్ అయ్యుండి ఆన్ స్కిల్డ్ జీతం తీసుకోవడం బాధాకరం అన్నారు. వీళ్లు సమ్మె నోటీస్ ఇచ్చి 45 రోజులు అయినప్పటికీ కూడా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడంతో శాంతియుత మార్గంలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. వీరికి మా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. వీరి ప్రధాన డిమాండ్ అయినటువంటి క్యాడర్ చేంజ్ మరియు 60 జీవో ప్రకారం జీతాలు తక్షణమే పెంచాలని సమాన పనికి మా వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు . రేపు ఆరోగ్యశాఖ మంత్రి తో జరిగే చర్చలు ఆరోగ్యమిత్రాలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్రాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షుడు అల్లావుద్దీన్ , గంగాధర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్య మిత్రాల సమస్యలు పరిష్కారం విషయంలో కాలయాపన చేస్తూ ఆరోగ్య మిత్రాలను ఆందోళనకు గురిచేయడం విచారకరం అన్నారు . తక్షణమే క్యాడర్ చేంజ్ మరియు 60 జీవో ప్రకారం జీతాల పెంపు చేయాలని సమాన పనికి సమాన వేతన చట్టం అమలు చేసి ఆరోగ్యమిత్రలకు అండగా ఉండాలని కోరారు. రేపు జరగబోయే చర్చలు మిత్రులకు అనుకూలంగా సఫలం కావాలని సమస్యలు పరిష్కారం చేయాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో జరిగే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం ఆజ్యం పోసినట్లు అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్రాలు కృష్ణవర్ధన్ , మహేందర్, అంజయ్య, అనిల్, జయవర్ధన్, మహేష్ , రాజు, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుట్ల గ్రామంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం వెళ్ళుట్ల గ్రామంలో ఈరోజు ఎల్లారెడ్డి. ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీబలోపిత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా . కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాంరెడ్డి మాజీ మున్సిపల్ చేర్మెన్ సత్యనారాయణ. మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ ప్యాక్స్ మాజీ చెర్మన్ బోండ్ల సాయిలు,మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్ వైస్ ప్రసెడెంట్ కిరణ్,బీసీ సెల్ అధ్యక్షులు భాస్కర్, మరియు వెంకట్, మహిపాల్ , మహేందర్ తధితులు పాల్గొన్నారు. వెళ్ళుట్ల గ్రామ మరియు తండా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.నాయకులు. కార్య కర్తలు. గ్రామ ప్రజలు పాల్గొనడం మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఎన్‌సిసి విద్యార్థులు ఎంపిక



నీలగిరి వార్త:

బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో తొలిసారిగా ఎన్సిసి ఎంపికలు నిర్వహించారు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 12వ బెటాలియన్ ఎన్సిసి సుబేదార్ అర్బిత్ సింగ్ గుర్జిత్ సింగ్ లో సెలక్షన్ నిర్వహించారు మొత్తం 24 మంది విద్యార్థులు ఎంపికయ్యారు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి కృష్ణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ ఏ ఎన్ఓ పరచంద్ విట్టల్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్లం గ్రామంలో గణేష్ మండపం లడ్డు వేలం పాట

నీలగిరి వార్త:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం లో మాల యువజన సంగం యూత్ పవర్ సొసైటీ గణేష్ మండలి వారు చివరిగణనా దుని నిమజ్జనం సందర్భంగా13001రూ లడ్డు వేలం పాట లో లడ్డు ను సొంతం చేసుకున్న మన్నె సురేష్ సరోజ దంపతులు నిమజ్జనం శోభయాత్ర సందర్భంగా వినాయకుని లడ్డు ను తీసుకున్న సురేష్ కు యూత్సభ్యులు.మాల సంగం పెద్దమనుషులు ఘనంగా సన్మానం చేశారు .ఈ కార్యక్రమం లో మాల సంగం గణేష్ మండలి అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, యూత్ పవర్ సొసైటీ అధ్యక్షులు మన్నె ఐకేపీ సాయిలు, మాల సంగం పెద్దలు మన్నె రమేష్, డాక్టర్ సాయిలు, మన్నె చిన్న సాయిలు, బేగరి వెంకట్, రత్నం, మన్నె నాగభూషణం, మద్దెల చెర్వు గంగారాం, బేగరి బలరాం, మన్నె బలరాం, మన్నె విట్టల్, పోతురాజు సాయిలు, చిన్న మాంయ్యోల్లా సాయిలు, బేగరి బాలయ్య, యూత్ సభ్యులు శివ, నాగరాజు, సాయికుమార్, సంగమేశ్వర్, తదితరులు, పాల్గొన్నారు.



## కులం పేరుతో అవమాన పరిచిన వ్యక్తుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కులాంతర పెళ్లి చేసుకున్న దంపతులు అంత్యక్రియలకు హాజరైతే సాంఘిక బహిష్కరణ చేసి కులం పేరుతో అవమానపరిచిన వ్యక్తుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. భాగయ్య, జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి నాగభూషణం. జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాజన్న, ఉమ్మడి జిల్లా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లని శివ మాట్లాడారు. తాడ్వాయి గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ కులానికి చెందిన ఎరుకట్ల అక్షయ అదే గ్రామానికి చెందిన బీసీ కుర్మా కులానికి చెందిన బీర్ల అనిల్ గత ఐదు నెలల క్రితం ప్రేమించుకొని కులాంతర పెళ్లి చేసుకోవడం జరిగిందని. గత నెల అనిల్ మేనమామ బీర్ల రాజయ్య మృతి చెందాడని తెలిస్తే అంత్యక్రియలకు వెళ్ళినందుకు మాదిగ కులానికి చెందిన అమ్మాయితో ఎప్పుడైతే పెళ్లి చేసుకున్నావో అప్పుడే నీవు కూడా మాదిగ కులానికి చెందిన వాడివి అయినవని మీరిద్దరూ ఇక్కడ ఉంటే మేము అంత్యక్రియలు చేయమని చెప్పడంతో వెంటనే అక్కడినుండి తిరిగి రావడం జరిగిందని తెలిపారు. దీనిపైన తాడ్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీస్ స్టేషన్కి వెళ్తే ఎస్సై అవమానించి మాట్లాడుతున్నాడని తెలిపారు. అంతేకాకుండా కుర్మా కులస్తులు అనిల్ వారి అమ్మానాన్నతో కుర్మా కులస్తులతో మాట్లాడిన కూడా 5 లక్షల రూపాయల జరిమానా అనిల్ కు విధిస్తామని అనడం జరిగిందని దీని పైన గురువారం జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని వెంటనే జిల్లా ఎస్పీ గారు వారికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షయ అనిల్ పాల్గొన్నారు.

## గృహజ్యోతి హామీ లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ







### 46 వ వార్డు కౌన్సిలర్ కోయల్ కార్ కన్నయ్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అలాగే రాష్ట ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ సహకారం తో ఇచ్చిన హామీలలో భాగంగా ఈరోజు 46 వ వార్డులో గృహజ్యోతి హామీ క్రింద లబ్ధి పొందిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల సర్టిఫికెట్లను లబ్దిదారులకు పంపిణీ చేయటం జరిగింది. దీనిని లామినేషన్ చేసుకొని ఉంచుకోగలరని మనవి చేశారు. ఆన్లైన్ కాని వారికి మరొక్కసారి తీసుకోవడం జరుగుతుంది, కొద్దిగా టైం తీసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చేస్తుంది.మన వార్డులో రేషన్ షాపుల్లో 004,005,006,30 నెంబర్ల లలో ఇట్టి లిస్టు వున్నది. కావున రేషన్ షాప్‌ల వారికి వార్డు ఆర్ పి బభిత ను సంప్రదించగలరని కౌన్సిలర్ కోయల్ కార్ కన్నయ్య తెలిపారు.

## శ్రీ కల్కి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో పౌర్ణమి అన్నదానం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

స్వర్ణయుగ శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ దేవాలయం ఆధ్వర్యంలో ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం పాత బస్టాండ్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ 6 నెలల నుండి పౌర్ణమి అన్నదాన కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని పౌర్ణమి అన్నదానం వలన వంశాభివృద్ధి జరుగుతుందని కుటుంబానికి మంచి జరుగుతుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నేటి అన్నదానానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి పౌర్ణమికి 251 చెల్లించి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించేవారు 98496 01438 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.400 మందికి అన్నదానాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,సిద్ధంశెట్టి శ్రీనివాస్, దోమకొండ శ్రీనివాస్,పంపరి లక్ష్మణ్,మామిడి రాకేష్, కొడిషాల గంగాధర్,రాజేశం పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ధరణి పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ధరణి, ఓటర్ ఇంటింటా సర్వే, ప్రజావాణి, ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న ధరణి ఫైళ్లను సత్వరమే పూర్తి చేయాలని తాసిల్దారులను ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాలు తాసిల్దార్ కార్యాలయాలలో పెండింగ్ లేకుండా చూడాలని కోరారు. ఇంటింటి సర్వే ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 26 లోగా 100% సర్వే పూర్తయ్యే విధంగా అధికారులు చూడాలని తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. జిల్లాస్థాయి ప్రజావాణిలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. నాలుగు రోజుల్లో ప్రజావాణి దరఖాస్తులను 100% పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వ భూములు అక్రమణకు గురి కాకుండా అధికారులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా అక్రమణకు గురైనట్లు తెలిస్తే క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్రమణ నకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. సివిల్ సప్లై అధికారులతో సిఎంఆర్ పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో లు రంగనాథరావు, ప్రభాకర్, ఏవో మసూర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు సుమలత, స్వప్న, సరళ, ఇందిరా ప్రియదర్శిని, తాసిల్దార్లు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## నూతన బోర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు కామారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి గురువారం రోజున కామారెడ్డి పట్టణంలోని లింగాపూర్ 9వ వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తునందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పడిగే సుగుణ, పాత శివ కృష్ణమూర్తి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫాల్ట్ రైస్ మిల్లర్లు గడువు లోగా నగదు లేదా బియ్యం రూపంలో చెల్లించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు ఈనెల 27వ తేదీ లోగా నగదు లేదా బియ్యం రూపంలో చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మిల్లర్లను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం 2021-22,2022-23 ఖరీఫ్ డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో సీఎంఆర్ పెండింగ్ బకాయిలపై సమావేశం నిర్వహించారు. డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు చెల్లించకపోతే ఈనెల 27 తేదీ తర్వాత వడ్డీతో నగదు చెల్లించడానికి అనుమతించబడుతారని చెప్పారు. బకాయిలు చెల్లించడంలో విఫలమైతే వారిపై ఆర్ఆర్ చట్టం ప్రయోగిస్తామని డిఫాల్ట్ మిల్లర్స్ ను అదనపు కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## కాశీలో ముగిసిన చాతుర్మాస్య దీక్షలు



నీలగిరి వార్త:

బాన్సువాడ దండి సుదర్శన పీఠాధిపతి శ్రీ సుదర్శన దండి స్వామిజీ ఆధ్వర్యంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి జులై నెలలో కాశీ క్షేత్రం లో ప్రారంభించి మూడు నెలల అనంతరం సెప్టెంబర్18 న దీక్షలు ముగించారు.దీక్ష తీసుకొని మూడోసారి చాతుర్మాస దీక్ష ముగించుకొని తిరిగి బాన్సువాడ వస్తున్నరు. కాశీ దండి సుదర్శన స్వామీజీ కాశీలో కాశీ విశ్వేశ్వరుని సన్నిధానంలో మూడోసారి చాతుర్మాస చేసి దిగ్విజయంగా తిరిగి బాన్సువాడకు రావడం స్వామీజీ యొక్క శిష్యులందరూ కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు స్వామీజీ దర్శనం లేక నాలుగు నెలలు అవుతుందని. శిష్యులందరూ ఆనందంతో స్వామి జీకి స్వాగతం పలకాలని స్వామీజీ ముఖ్య అనుచరులు అందరికీ తెలియపరిచారు.

## క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను ఆహ్వానించిన గ్రేస్ సంస్థ సభ్యులు




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ప్రజలలో క్యాన్సర్ పై అవగాహన కలిపించడంలో భాగంగ గత దశాబ్ద కాలంగా రన్ ఫార్ గ్రేస్ కార్యక్రమాన్ని గ్రేస్ సంస్థ నిర్వహిస్తుంది. ఈ ఏడాది శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గోచిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సామజిక, రాజకీయ, సిని ప్రముఖులు హాజరు అయితున్న నేపద్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ టీపీసీసీ కార్యదర్శి సామ్యుల్ కార్తీక్ మరియు సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## శ్రీకృష్ణ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాట





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శ్రీ కృష్ణ కాలనీలో గణేష్ ఉత్సవాలు 1999 సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగింది నేటి వరకు 25 సంవత్సరాలు అయింది మొదటిసారి 1999లో లడ్డు వేలం పాట 450 రూపాయలకు వేలంపాట పాడడం జరిగింది నేడు అనగా 2024 సంవత్సరం గణేష్ ఉత్సవాల రోజున అతి భారీగా పోయిన శేరిలింగంపల్లి పరిధిలో శ్రీకృష్ణ కాలనీ నల్లగండ్ల లో మొదటి లడ్డు వేలం పాట లో 203000/రూపాయలకు పి లక్ష్మణ్ దక్కించుకొన్నారు మరియు రెండవ లడ్డు వేలం పాట 175000/ రూపాయలకు ఎల్ సిద్దు దక్కించుకున్నారు మరియు మూడవ లడ్డు వేలం పాట 135000/రూపాయలకు టేకులపల్లి రమేష్ దక్కించుకున్నారు వీరిని ఆ భగవంతుడు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీకృష్ణ కాలనీ ప్రెసిడెంట్ ఎల్ లక్ష్మణ్ దగడ్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ పి రాజు ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ టి మహాదేవ్ ముదిరాజ్, మరియు కాలనీ పెద్దలు మహిళలు యూత్ అందరం కలిసి కోరుకుంటున్నాము.

## మండల బిజెపి నాయకులు ఎలాంటి సమాచారం లేకుండా ఆల్ పార్టీ మీటింగ్

### బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్

### నవబుపేట్ మండల ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించాలి అని బిజెపి నవాబుపేట్ మండల ఇన్చార్జ్ రామకృష్ణారెడ్డి మరియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి రాబోయే సర్పంచ్ ఎన్నికల ఓటర్ లిస్ట్ గురించి చర్చించాలి. కానీ గురువారం నవబుపేట్ మండల కేంద్రంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల మీటింగ్ కాకుండా కొన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలని ప్రశ్నించారు. మండల అధికారులు బిజెపి పార్టీ మండల నాయకులకు ఎవరికి చెప్పారు తెలియదని అన్నారు. మండల అధికారులు ఈ విధంగా ఒంటెద్దు పోకడ పోవటం అన్ని పార్టీలను కలయికలో తారతమ్యాలు చూపడం సరైనది కాదని ఆరోపించారు.



## ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ

### సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

### అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది అవిశ్రాంత కృషి ప్రశంసనీయం



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి.

రాష్ట్రవ్యాప్తంగా వైభవంగా జరిగిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. చక్కటి సమన్వయంతో పనిచేసి, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేసిన అన్ని విభాగాల అధికారులు, నిర్వాహకులు మరియు సిబ్బందిని కమీషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. సీసీటీవీల ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తూ అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయడానికి అవసరమైన సాంకేతికపరమైన తోడ్పాటు అందించిన ఐటీ సెల్ సిబ్బందిని కమిషనర్ ప్రశంసించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేలా తగిన బందోబస్తు ఏర్పాట్లతో పాటు అన్నిరకాల చర్యలు తీసుకోవడం వల్లే సామరస్య వాతావరణంలో వేడుకలు జరిగాయని కమిషనర్ పేర్కొన్నారు.

నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద క్రేన్లు, బారికేడ్లు, మంచినీటి వసతి, గజ ఈతగాళ్ళు, లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించామని, నిమజ్జనంకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు పలు దఫాలుగా నిర్వహించామని, కట్టుదిట్టమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించామని కమిషనర్ తెలిపారు. వేడుకల ప్రారంభం నుండి నిమజ్జనం ప్రక్రియ ముగిసే వరకూ అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది అవిశ్రాంతంగా, క్రమశిక్షణతో, అప్రమత్తంగా విధులు నిర్వర్తించడం వల్లే నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని కమిషనర్ పేర్కొన్నారు. వివిధ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామని, వారి సహకారం కూడా అభినందనీయమని పేర్కొన్నారు. అదే విధంగా ముస్లింలు పవిత్రంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబీ వేడుకలు కూడా ప్రశాంతంగా జరిగాయని, గణేశ్ నవరాత్రి వేడుకలు, మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్నేహపూర్వక వాతావరణంలో జరగడం రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న సామరస్య వాతావరణానికి ప్రతీక అని కమీషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని ఖాళీల భర్తీ

### జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని స్పెషల్ ఆఫీసర్, పిజిసిఆర్టి, సిఆర్టిటి పిఈటి లు అలాగే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని స్పెషల్ ఆఫీసర్ సిఆర్టీల ఖాళీలలో తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు గత సంవత్సరం ఆన్లైన్ ద్వారా పరీక్ష నిర్వహించామని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. మెరిట్ లిస్ట్ ఆధారంగా ఖాళీలను భర్తీ చేశామని తెలిపారు. ప్రస్తుతం 2024 - 25 విద్యా సంవత్సరంలో ఉన్నటువంటి ఖాళీలను గత సంవత్సరం నిర్వహించిన పరీక్ష మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులతో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయమని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారని ఆమె పేర్కొన్నారు.

**ఖాళీల వివరాలు :**

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్ - 03, పీజీ సీఆర్టీ ఇంగ్లీష్ - 05, పీజీ సీఆర్టీ ఫిజిక్స్ - 01, పీజీ సీఆర్టీ కెమిస్ట్రీ - 02, పీజీ సీఆర్టీ బాటనీ - 01, పీజీ సీఆర్టీ నర్సింగ్ 1 , 11 - 04, పీజీ సీఆర్టీ తెలుగు - 03, సీఆర్టీ తెలుగు - 01, సీఆర్టీ హిందీ - 03, సీఆర్టీ ఇంగ్లీషు - 02 , సీఆర్టీ మాథ్స్ - 06 , సీఆర్టీ ఫిజికల్ సైన్స్ - 04, సీఆర్టీ బయోలాజికల్ సైన్స్ - 04, సీఆర్టీ సోషల్ - 01, పిఈటీ - 05, అలాగే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో - స్పెషల్ ఆఫీసర్ - 01 , సీఆర్టీ మాథ్స్ - 01 మొదలగు ఖాళీలు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధి కారి రేణుకా దేవి తెలియశారు.

## జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేయాలి



### రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలి అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని కొన్ని జిల్లాలలో మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం అర్హనీయమని ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. గురువారం మాదిగ జేఏసీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఈదాన్నోళ్ళ రాజు మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా మొదటిరోజు వికారాబాద్ పట్టణానికి చేరుకున్న యాత్ర ను ఉద్దేశించి పిడమర్తి రవి మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మాదిగ ఐక్య కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా ఈరోజు రాత్రి జిల్లా చేరుకుంటుందని ఈనెల 30న బోనగిరిలో ముగింపు సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జెడ్పిటిసి మోషవర్ రవి మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బుల్లికొండ వీరేందర్ ఎంహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జేర్రిపోతుల సాయన్న మాదిగ, మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, కళాకారులు మాదిగ పిడమర్తి రాంబాబు, గద్దల రమేష్, వజిత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ లిస్ట్ గురించి చర్చ: ఎంపీడీవో అనురాధ

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో అనురాధ ఓటర్ లిస్ట్ గురించి చర్చించారు. ఇప్పటికేగ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా వార్డుల వారిగా సరిచేయాలని సూచనలు చేయడం జరిగిందన్నారు. గ్రామపం చాయతీ కార్యదర్శులు ఓటర్లు ఎవరి వార్డులో వారు కుటుంబ సమేతంగా ఉండే విధంగా ఒక దగ్గరికి చేర్చాలని తెలపడం జరిగిందన్నారు. ఓటర్ లిస్టు జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే నిరభ్యంతరంగా మీయొక్క సలహాలు సూచనలు కూడా తెలపవచ్చు అన్నారు.





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

రైతులు సమస్యలపై పోరాటం మేరకు బారాస పార్టీ అధినేత కె చంద్రశేఖర రావు పిలుపు మేరకు ప్రజాభవన్ ముట్టడి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులను పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని చందానగర్ పోలీస్ స్టేషన కు మిద్దెల మల్లారెడ్డి గుర్ల తిరుమలేష్ ప్రతాప్ రెడ్డి ఉమేష్ తదితరులు తరలించారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ కార్యాలయం వద్ద అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

### అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రాజీవ్ ఆరోగ్యశ్రీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వికారాబాద్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సమ్మె చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెలో భాగంగా గురువారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌కు ఆరోగ్యశ్రీ ఉద్యోగులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలను చెప్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ సమ్మెలో పాల్గొన్నటువంటి మిత్రులు ప్రధానంగా ప్రధాన డిమాండ్స్ ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ సందర్భంగా రాజు ఆరోగ్యశ్రీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,డిపిఓ కేడర్ కల్పించాలని, కనీస వేతనం కల్పించాలనీ పేర్కొన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 35000 రూపాయల వరకు అమలు పరచాలని, టి ఎ, డి ఏ లు ఇవ్వాలని ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జి బాలరాజు,వి నర్సింలు,సి ప్రభాకర్,బి బుచ్చయ్య, సిహెచ్ శ్రీనివాస్, టి అరుంధతి, జయశ్రీ ,శైలజ,ఎస్ నరసింహులు, టి శంకరప్ప, మహేష్ కుమార్, సిఐటియు నాయకులు మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగారెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పిన అధైర్య పడకు అండగా ఉంటాం

### మాజీ శాసనసభ సభ్యులు కె ఎస్ రత్నం





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

లింగంపల్లి గ్రామానికి చెందిన తన అనుచరుడు పాండురంగారెడ్డి అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరాడు అన్న విషయం తెలిసి వెళ్లి పరామర్శించిన చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కె స్ రత్నం అన్న .నారేగూడ గ్రామానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహీత బి. శివరాజ్ వాళ్ల తమ్ముడు రాంచెందర్ ను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది.